స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

కీ.శ.ప్రకాశ : నెల్లూరు శ్రీరాములుగారి

జిల్లా చరిత్ర

సంపుటి : 78 సంచిక 42 19-10-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-





క్రిష్ణాపట్నం పోర్టు వైఎస్ జగన్ స్వాధీనం?



క్రిష్ణాపట్నం పోర్టులో మొదలైన పనులు.

క్రిష్ణాపట్నంలో నిర్మిస్తున్న ఓడరేవు యాజమాన్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ వార్తతో జిల్లా మొత్తం ఒకరకంగా ఉలిక్కి పడిందని చెప్పడం అతి శయోక్తి కాదు. క్రిష్ణాపట్నం ఓడ రేవు నుంచి దిగుమతి అయ్యే బొగ్గు, ఎగుమతి అయ్యే ఇనుప ఖనిజం మొత్తాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి వైఎస్ జగన్ వ్యూహాత్మకంగా ఈ ఓడ రేవు యాజమాన్యాన్ని తన వరం చేసుకున్నారని నిర్ధారణ అవుతున్నది.

సవివర కథనం 15వ పేజీలో

★ **బలిచ్చే పోలేరమ్మకు తిరుమల వెంకన్న, శేషవస్త్రం కప్పడం సీమంజసమా?**

వెంకటగిరి జాతరలో కరుణాకర్‌రెడ్డి అపశృతి

సమగ్ర కథనం 4వ పేజీలో





ఖచ్చితమైన బహుమతి + బంపర్ డ్రా

(ప్రతి మొబైల్ / సిమ్‌కార్డ్ / బ్లూటూత్ కొనుగోలుపై)

రూ. 100/- కొనుగోలుతో మారుతి ఆల్టో కారు గెలుచుకోండి!



C140i + Airtel
రూ. 1999/- మాత్రమే ఉచితం
• 2 నం॥ ఇన్‌కమింగ్
• రూ.2000/- టాక్‌టైమ్



LG 110 + Airtel
రూ. 1999/- మాత్రమే ఉచితం
• 2 నం॥ ఇన్‌కమింగ్
• రూ.2000/- టాక్‌టైమ్



1600 + Airtel
రూ. 1749/- మాత్రమే ఉచితం
• 1 నం॥ ఇన్‌కమింగ్
• రూ.300/- టాక్‌టైమ్

Big C
MULTI BRAND MOBILE SHOWROOM
బర్డీ ఎదురుగా, నెల్లూరు. సెల్: 99896 66116

బాలాజి వాచ్ & ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు. సెల్: 99496 66116

భూతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
విజయదశమి శుభాకాంక్షలు



కేవలం రూ.10/-ల నుంచి JOHNSON

ఫ్లోర్ & వాల్ టైల్స్ దొరుకు ఏకైక
జాన్సన్ ఎక్స్‌క్లూజివ్ షోరూం ఎస్‌వి టైల్ హౌస్

Marbonite

S.V.Tile House
25-2-1146, G.G.R.Complex,
Opp: DSR Govt. Hospital 2nd gate, Dargamitta,
Nellore - 4. Ph: 0861 - 2347980. Cell:94402 78770

శ్రీ రామచంద్రా నర్సింగ్ హోమ్
మల్టీ స్పెషాలిటీ మరియు లేజర్ సర్జికల్ సెంటర్
గాంధీనగర్, సండేమార్కెట్ దగ్గర, పాగతోట, నెల్లూరు. ఫోన్: 2324801, 2326727

తేది: 21.10.07
ఉ॥ 10గం॥లకు ప్రారంభం

ENT విభాగం
డా॥ A.హరిశ్చంద్రారెడ్డి, M.S.,(ENT)
చెవి, ముక్కు గొంతు స్పెషలిస్ట్
డా॥ A.సతీష్‌చంద్రారెడ్డి, M.S., (ENT)
చెవి, ముక్కు గొంతు స్పెషలిస్ట్

పిల్లల విభాగం
డా॥ A.ఆదిలక్ష్మి M.D., D.Ch (Pediatrics)
పిల్లల స్పెషలిస్ట్

కాన్పులు, గర్భకోశ విభాగం
డా॥ A.వైదేహి, M.B.B.S., D.G.O
కాన్పులు గర్భకోశవ్యాధి వైద్య నిపుణులు

ఆధునీకరించిన శ్రీ రామచంద్రా నర్సింగ్ హోమ్‌లో
డా॥ A.వైదేహి M.B.B.S., D.G.O. గారి ఆధ్వర్యంలో
కాన్పులు, గర్భకోశ వ్యాధి చికిత్సా విభాగం ప్రారంభం



మహా నగరాలకు పరిమితమై, సామాన్యులకు
అందుబాటులో లేని "సర్జికల్ లేజర్"ను నెల్లూరు జిల్లాలో
మొట్టమొదటిసారిగా మా నర్సింగ్ హోం నందు
ప్రవేశపెట్టబడి ఆపరేషన్లు నిర్వహించుచున్నామని
సగర్వంగా తెలియజేయుచున్నాము.

ప్రారంభకులు
గౌ॥ శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు
నెల్లూరు శాసనసభ్యులు

ప్రారంభోత్సవానికి విచ్చేయవలసినదిగా
సహాడాక్టర్లకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక ఆహ్వానం.

70 ఏళ్లక్రితం ఈ వారం

బాల్టీవాలా విడుదలయిరి

'జామీను మీద విడుదల పొందిన వెంటనే తాను బొంబాయికి పోవుదునియు, 1937 నవంబరు 1వ తేదీలోపల తాను తిరిగి నెల్లూరునకు రానియు, సభలయందు ఉపన్యసించనియు, తిరేగింపుల యందు పాల్గొననియు. పిటిషనరు ఒప్పుదల వ్రాసియివ్వవలెను' అని 21వ తేదీ హైకోర్టు వారుత్తర్వు చేసిరి. ఆ ప్రకారం 22వ తేదీ జామీనుపై విడుదల కాబడిరి. కోర్టు వద్ద వేలకు వేలు ప్రజలు గుంపులు గుంపులుగా చేరి జయజయ ధ్వానములు చేసిరి. విడుదలైన వెంటనే వారు

22-10-1937

పేజీలు: 8 వెల: 0-1-0

మైపాడు వెళ్లిరి.

గూడూరు మైకా కంపెనీల యజమానుల దుర్మార్గాలు

నెల్లూరు జిల్లాలోనున్న కర్మాగార మలన్నింటిలో మైకా డిపోలు చాలా ప్రసిద్ధి కెక్కినవి. ఈ డిపోలలో మగవారి కంటే ఎక్కువగా ఆడవారే పనిచేయుచున్నారు. ఈ ఆడవారందరు పేదవారగు కూలి నాలి జనమే. వీరికి యజమానులిచ్చు కూలి దినమునకు మూడు నాలుగణాలకంటె మించదు. అయితే ఆ యజమానులు ఏ కూలిజనము సహాయమున పెద్ద నాగరీకులు, ఐశ్వర్య వంతులు, భోగపరులు కాగలుగుచున్నారో. ఆ కార్మికులను నీచాతి నీచులుగా చూచుచున్నారు. వీరి కార్యక్రమాలకు గురియై ఎందరో మానవతులు తమ దౌర్భాగ్య జీవితమునకై తమ మానమును పోగొట్టుకొనుచున్నారు. అడుగువారు లేకపోవుట వలన దినదినానికి వారి దుర్మార్గములు మించి పోవుచున్నవి. కనుక కార్మిక శ్రేయోధిలాషులగు గవర్నమెంట్‌వారో లేక ఏ ఇతర సంస్థల వారో పూనుకొని ఈ దుష్కృత్యాలను పోగొట్టి భారత జాతీయ మానగౌరవమును కాపాడేరు గాకయని ప్రార్థించుచున్నాను.

-గూఢ సేవకుడు

ఇద్దరూ దొంగలే!

తమ ఆస్తుల విచారణకు సిద్ధమని ఇటు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, అటు ప్రతిపక్షనేత నారా చంద్రబాబునాయుడు ఆడుతున్న నాటకం ప్రజలలో ఏహ్యభావం సృష్టిస్తున్నది. రాష్ట్ర రాజకీయాలలో వీరిద్దరి తీరు ఏమిటో, పాత్ర ఏమిటో ప్రజలందరికీ తెలుసు. వారి జీవితాలలోని చీకటి కోణాలపై కూడా ప్రజలలో పలురకాల ప్రచారాలున్నాయి. రాజకీయాలలో ఇద్దరూ నీతిమంతులు కాదన్న నిజం ఎవరికి ఎవరూ ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రాజకీయాలలోకి రాకమునుపు చంద్రబాబు అత్యంత సాధారణ రైతు కుటుంబీకుడు. అంజయ్య క్యాబినెట్‌లో మంత్రి అయ్యేనాటికి ఆయనకు స్వంత కారు కూడా లేదని చెప్తారు. రాజకీయ కార్యక్రమాలకే కాదు, వ్యక్తిగత అవసరాల కోసం కూడా మిత్రుల సహకారం తప్పని సరి అయ్యేదని తెలిసిన వారు చెప్తారు. కానీ ఎన్‌టిఆర్ కుమార్తెతో వివాహం తర్వాత ఆయన స్థితిగతులు మారిపోయాయి. ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ మార్పులు మరింత వేగం పుంజుకున్నాయి. ఈరోజాయన కుటుంబం అనుభవిస్తున్న సిరి సంపదలన్నీ, ఎన్‌టిఆర్ ఇచ్చిపోయిన ఆస్తిపాస్తుల ద్వారా మాత్రమే సంపాదించినవి అంటే నమ్మేవాడెవడూ లేడు.

వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేనాటికి తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో ఉండేవాడని రాజకీయ వర్గాలన్నింటికి తెలుసు. బంజారా హిల్స్‌లోని ఆయన ఇంటిని ఒక రియల్ ఎస్టేట్ సంస్థకు జాయింట్ వెంచర్ భాగస్వామ్యంలో ఇచ్చి, కమర్షియల్ భవంతి కట్టించాలనుకున్నారు. అంటే, ఒక భవనం స్వంతంగా కట్టుకునేందుకు చేతిలో కాసులు లేనట్లు లెక్క. కానీ ఇప్పుడా యన కుటుంబం ఆస్తిపాస్తులు, పరిశ్రమలు, విద్యుత్ కేంద్రాలు వంటి వాటిలో టాటా బిర్లాలను దాటిపోయే పరిస్థితి కన్పిస్తున్నది.

చంద్రబాబు అధికారంలోకి వచ్చేనాటికి ఎమ్మెల్యే ఎన్నికల ఖర్చు పాతిక లక్షల రూపాయల లోపు. కానీ అసాధారణమైన నియోజకవర్గాలలో మాత్రమే అభ్యర్థులు అంతకంటే అధికంగా వెచ్చించేవారు. ఆ వ్యయాన్ని లక్షల నుంచి ఒకేసారి కోట్లకు ఎగబ్రాకేటట్లు చేశాడు చంద్రబాబు. ఎక్కడో ఒకటి ఆరా నియోజకవర్గాలలో తప్ప ఈ రోజు ఏ ఎమ్మెల్యే అభ్యర్థి కూడా కనీసం రెండు కోట్లు లేకుంటే ఎన్నిక కాలేని దుస్థితి. ఈ అవాంఛనీయమైన ఎన్నికల వ్యయధోరణిని పంచాయితీ, మున్సిపల్‌వార్డు స్థాయికి తీసుకువెళ్లాడు ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి. గత సంవత్సరం జరిగిన మున్సిపల్, మండల, పంచాయితీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పరంగా ఆయన పంపిన సొమ్ము మొత్తాల గురించి ఆ పార్టీ నాయకులే కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. చంద్రబాబు కానీ, రాజశేఖర్‌రెడ్డి కానీ ఎన్నికలకు ఇంత భారీ స్థాయిలో నిధులు సమకూర్చుకోవడానికి తమ ఆస్తులు అమ్మడం లేదని లోకానికంతా తెలుసు. ప్రజల నుంచి వివిధ రూపాలలో దోచుకున్న సొమ్మునే తమకు లంచంగా వెదజల్లుతున్నారని ప్రతి ఓటరుకు బాగా తెలుసు.

అందువల్ల తామేదో నీతిపరులమని, అవినీతి మచ్చలేని వారమని ప్రజల ముందు వీరు వీధి నాటకాలు ఆడవలసిన అగత్యం ఎంత మాత్రం లేదు. విచారణ కమిషన్‌వల్ల ఏమి జరుగుతుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ విచారణలు పూర్తయ్యి, నివేదికలు వచ్చేనాటికి ప్రభుత్వాలు మారిపోతాయి. నివేదికలు సెక్రటరియేట్ రికార్డు రూములో దుమ్ము కొట్టుకుంటూ పడిపోతాయి. విచారణకు ఏ రాజకీయ వాది కూడా మనస్ఫూర్తిగా సహకరించరు. కాలికి వేస్తే మెడకు, మెడకు వేస్తే కాలికి వేసి, కమిషన్‌లను నానా తిప్పలు పెడతారు. ఆరోపణలకు ఆధారాలు దొరకవు. ఒక్క అధికారి, నేతలకు వ్యతిరేకంగా వచ్చి సాక్ష్యం చెప్పే పరిస్థితి ఈ దేశంలోనే లేదు. అసలు విచారణ పూర్తయ్యేవరకు ఆరోపణలు చేసిన వాడు, నిందపైన పడినవాడు ఒకటి కారన్న గ్యారంటీ ఎంత మాత్రం లేదు. తాను ప్రతిపక్షనేతగా ఉన్నపుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ ఆస్తులు మీద రాజశేఖర్ రెడ్డి న్యాయ స్థానంలో కేసు వేశాడు. తీరా అది విచారణకు వచ్చే సమయానికి తనంతట తానుగా కేసు ఉపసంహరించుకొన్నాడు. వేసిన కేసు వెనక్కు తీసుకోవడానికి ఆ రోజు వారిద్దరి మధ్య ఏ ఒప్పందం జరిగిందో, ఏ లావాదేవీలు నడిచాయో భగవంతుడికి ఎరుక.

ఈ ఇద్దరు నేతలు దొంగలన్న నిజాన్ని ఏ విచారణ కమిషన్ నిర్ధారించవలసిన అగత్యం లేదు. పిల్లి కళ్లు మూసుకొని పాలు త్రాగినట్లు కమిషన్‌ల చాటుమాటున తమ తప్పులకు క్లీన్‌చిట్ ఇప్పించుకోవడానికి ఇద్దరూ కలసి దొంగనాటకం ఆడుతున్నట్లు అర్థమౌతున్నది. ప్రజలను అంత వెర్రి వాజమ్ములుగా భావించడం సమంజసం కాదు. వేరేదారి లేక ఎవరో ఒకటికి ఓటు వేయక తప్పదం లేదు కానీ, సరైన ప్రత్యామ్నాయం ఉంటే ప్రజలే వీరికి బుద్ధి చెప్పి ఉండే వారనడం నిజం. రాజకీయాల మీదనే ప్రజలలో విశ్వాసం నశింపజేసేరీతిలో ఉన్న ఈ ఇద్దరు నేతల ప్రవర్తన, రెండు పార్టీల తీరు చూస్తుంటే రోత కల్గుతున్నది; బాధ కల్గుతున్నది.

50 ఏళ్లక్రితం ఈ వారం

రాజుగారికి దేశస్థాయిలో పదవి?

అల్లూరు సత్యనారాయణరాజు గారు భారత కాంగ్రెస్ కార్యదర్శి కాగలరని పదంతులుండినవి. కాని అవి ఆధారరహితమని అనుకున్నాము. సంజీవరెడ్డి గారు కొవ్వలిలో వెలిబుచ్చిన ఈ క్రింది మాటలను పరిశీలిస్తే రాజు గారికి దేశస్థాయిలో పదవి లభించడం భాయమనే పూహించవలసి వస్తున్నది. సంజీవరెడ్డి గారి మాటలు -.... "ఆంధ్ర నాయకత్వ అవధులు దాటిపోయాడు మీ అల్లూరి. అచిరకాలంలోనే అఖిల భారత నాయకులలో

18-10-1957

పేజీలు: 16 వెల: 12నయాపైసలు

ఒకరు కాబోతున్నారు...."

ఆంధ్రుడు వున్నత పదవికి పోయినందువల్ల రాష్ట్రానికి గతంలో నష్టమే జరిగింది గానీ, లాభం చేకూరలేదు.

నెల్లూరు ముచ్చట్లు

డాక్టరు గోపాలరెడ్డి గారికి విద్యాభూషణ బిరుదు

ఆర్థిక శాఖామాత్యులు, ఆంధ్ర సాహిత్య అకాడమి అధ్యక్షులు, వంగ సాహిత్యారాధకులు, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారికి, ఆంధ్ర ఆస్థానకవి, కవితా కృషిలో శత వృద్ధులైన పాద కృష్ణమూర్తిశాస్త్రి గారు "విద్యాభూషణ" బిరుదాన్నిచ్చి, సత్కరించి, భవిష్యత్తులో ఇతోధిక సాహిత్య సేవకు వారిని ప్రోత్సహించారు. శాస్త్రిగారి 92వ జన్మదినోత్సవ సందర్భంలో ఈ బిరుద ప్రదానం జరిగింది. గోపాలరెడ్డి గారు ఈ బిరుద ప్రదానానికి ఎంతో అర్హులంటూ శాస్త్రి గారు పద్య సుమాలతో సమర్థించారు..

బిరుదు పొందిన గోపాలరెడ్డి గారిని మేమభినందిస్తున్నాము.

-విమర్శకుడు

మల్లు రవికి పిసిసి ఇవ్వండి

ఖాళీగావున్న పిసిసి అధ్యక్ష పదవిలో మల్లు రవిని నియమించేందుకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ చర్యలు తీసుకోమనవి. రవి గతంలో ఎమ్మీగా, ప్రస్తుతం ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేకప్రతినిధిగా సమర్థవంతంగా పనిచేస్తున్నారు. ఆయన వివాదరహితుడు. చురుకైన వ్యక్తి. రాష్ట్రంలో పర్టీకరణ ఉద్యమం తీవ్రంగా వున్న ఈ పరిస్థితులలో మాల వర్గానికి చెందిన రవి, మాదిగ వర్గానికి చెందిన మహిళను వివాహం చేసుకొన్న ఆదర్శశీలి. ముఖ్యమంత్రితో కూడా సఖ్యతగా వుండే వ్యక్తిని పిసిసి అధ్యక్షుడిని చేస్తే పార్టీకి అన్నివిధాలుగా మేలు జరుగుతుంది. వున్నత కులానికి చెందిన వ్యక్తిని పిసిసి అధ్యక్షునిగా చేయడం సహేతుకం కాదు.

ఎస్.బాబు కావలి

అమలుకు నోచుకోని ప్రభుత్వ ఉత్తర్వులు

రాష్ట్ర ప్రభుత్వ వుద్యోగులకు కరవుభత్యాన్ని ప్రకటించినప్పుడల్లా ఎయిడెడ్ విద్యా సంస్థలలో పనిచేస్తున్న సిబ్బందికి వర్తింపజేస్తున్నారు. కాని పి.ఎఫ్ ఖాతాకు జమ కావలసిన కరువు భత్యం బకాయిలు మాత్రం ప్రభుత్వ ఉత్తర్వులలో సూచించిన తేదీలోగా

జనవాణి

జమ కావడం లేదు. దీనికి ప్రధాన కారణం జీతాల గ్రాంటు నుండి బకాయిలను డ్రా చేయడానికి వీలు లేదంటూ జీతాల బిల్లులు పాస్‌చేసే అధికారులు అడ్డు చెబుతుండడమే. ఈ చర్య అధికారుల అవగాహనా లోపానికి అద్దం పడుతుందనడంలో అతిశయోక్తి లేదు.

ఎ.సుధాకర్‌రావు విద్యానగర్

కృష్ణా గ్యాస్ ఏజెన్సీతో కష్టాలు

నెల్లూరు కస్తూరిదేవినగర్‌లోని ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కృష్ణా ఏజెన్సీలో పలు అవకతవకలు జరుగుతున్నాయి. నిర్వాహకులు గ్యాస్ సిలిండర్లను బ్లాకులో అమ్ముకుంటూ వినియోగదారులను మోసం చేస్తున్నారు. గ్యాస్ బుక్ చేసిన 14రోజులకు రమ్మంటూ, ఆరోజున వెళ్తే గ్యాస్ స్టాకు లేదంటూ మరో 14రోజుల తర్వాత రమ్మంటూ మర్యాద లేకుండా మాట్లాడుతున్నారు. సిలిండర్ బుక్ చేయను ఫోన్‌చేస్తే లిఫ్ట్ చేయరు. ఒకవేళ లిఫ్ట్ చేసినా గందరగోళ ప్రశ్నలు వేస్తారు. గ్యాస్ బుక్ చేయను ముందుగా వినియోగదారునికి కేటాయించిన నెంబరు గాక మరో నెంబరు ఎందుకు? ఇక్కడ పనిచేసే గుమాస్తాలు రౌడీలు. ఆడవాళ్ల పట్ల అనుచితంగా మాట్లాడుతున్నారు. వీరిపై చర్య తీసుకోవాలి.

ఎన్.పద్మజ నెల్లూరు.

దిక్కులేని డివిజన్

నెల్లూరు నగరంలోని 13వ వార్డును విభజించి 15వ డివిజన్ చేశారు. గతంలో ఈ ప్రాంతానికి సిపిఎం కౌన్సిలర్ ప్రాతినిధ్యం వహించేవారు. ఆ తర్వాత రెండేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ తాళ్లపాక అనూరాధ స్వల్ప మెజారిటీతో ఇక్కడ నుంచి గెలిచారు. ఎందుపల్లో ఈ డివిజన్‌లో అభివృద్ధి పనులే జరగడం లేదు. వీధులను శుభ్రం చేయరు. డ్రైనేజీలను కదిలించేవారు లేరు. వీధి కుళాయిలు లేక జనం నీటికై నానాపాట్లు పడుతున్నారు. వాసవినగర్ ఒకటి, రెండు వీధుల్లో పలు సమస్యలు తిష్టవేసి వున్నాయి. చిన్న పాటి సమస్యను కూడా పరిష్కరించలేని కార్పొరేషన్ వుండి ప్రయోజనమేమిటి?

టివి.నారాయణ నెల్లూరు

మైపాడు హత్యలను మళ్లీ ప్రచురించండి

35ఏళ్ల క్రితం మైపాడు బీచ్‌లో జరిగిన అక్కచెల్లెళ్ల హత్యలు అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని కలిగించాయి. 'జమీన్‌రైతు' ఈ హత్యల విషయమై పరిశోధనాత్మక కథనాలు ప్రచురించి హంతకులకు శిక్షపడేలా చేసింది. పర్తమానంలోనూ లైంగిక కారణాల వల్ల జరుగుతున్న హత్యలు అందరినీ హడలెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మైపాడు హత్యలపై వచ్చిన వార్తలను మళ్లీ 'జమీన్‌రైతు'లో ప్రచురించి, నిద్రాణమై వున్న మానవీయ విలువలను మేల్కొనేలా చేయగలరు.

నుమాలా హైదరాబాద్

నెల్లూరు ముచ్చట్లు

దేవాలయాల్లో తనిఖీలు

అజ్మీర్ దర్గా, హైదరాబాద్‌లో వరుస బాంబుపేలుళ్ల నేపథ్యంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని అన్ని దేవాలయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. దీనిలో భాగంగా రాజరాజేశ్వరి, కన్యక పరమేశ్వరి, మూలస్థానేశ్వర స్వామి ఆలయాల్లో బాంబు స్క్వాడ్‌లు రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టారు. డాగ్ స్క్వాడ్ సేవలను కూడా దీనికోసం వినియోగించుకొన్నారు. నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ సమయంలోనే బాంబు, డాగ్ స్క్వాడ్ తనిఖీలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా తమ క్షేమం కోసమని తెలుసుకొని ఊపిరి పీల్చుకున్నారు.

రంజాన్ పండుగ రోజు బారాషాహిద్ దర్గా వద్ద గల ఈద్గా పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించడంతోపాటు ప్రార్థన జరిగిన ప్రాంగణమంతా బాంబు స్క్వాడ్ క్షుణ్ణంగా తనిఖీ చేసింది.

డిఆర్‌డిఏ పిడిగా చెన్నకేశవరావు

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా జిల్లా రెవిన్యూ అధికారి చెన్నకేశవరావు 12వ తేదీ బాధ్యతలు స్వీకరించారు. రెండు నెలలుగా ఈ పదవిని భర్తీ చేయడంలో ప్రతిష్టంభన నెలకొని వుంది. డిఆర్‌డిఏ పాత పిడి విజయకుమార్ తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పదోన్నతిపై వెళ్లారు. దీంతో పలువురు ఈ పదవిని దక్కించుకోను పోటీలు పడగా చెన్న కేశవరావు విజయం సాధించారు. డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఇందిర క్రాంతి పథం అమలవుతుంది. ఈ పథకం ద్వారా ఆసరా, స్వావలంబన, పొదుపు గ్రూపులకు రుణాలు తదితర కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందిర క్రాంతి పథంకు కోట్ల రూపాయల నిధులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం విడుదల చేస్తుంటాయి.

పొదుపు గ్రూపులకు రుణాల మంజూరు, పంపిణీ చేయడంలో అవినీతి, అక్రమాలు జరిగి విజయకుమార్ బదలీకి కారణమయ్యాయి. కొత్తగా ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన చెన్నకేశవరావు అవినీతి, అక్రమాలను అరికట్టి ఇందిర క్రాంతి పథంను ముందుకు తీసుకెళ్లాల్సివుంది.

హాస్టల్ విద్యార్థి మృతిపై విచారణ

గూడూరు మండలం చెన్నూరు హాస్టల్ భవనం స్లాబ్ కుప్పకూలి విద్యార్థి మృతి చెందిన విషయమై సాంఘిక సంక్షేమశాఖ జాయింట్ డైరెక్టర్ పి.చినపోతురాజు 16వ తేదీ విచారణ చేశారు. ఈ ప్రమాదంలో ఎనిమిదవ తరగతి చదివే వినయ్ అనే విద్యార్థి మృతిచెందగా, ముగ్గురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ వ్యవహారమై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ మేరకు పోతురాజు సంఘటనా స్థలానికి వెళ్లారు. 18ఏళ్ల క్రితం 14లక్షల వ్యయంతో ఈ హాస్టల్ నిర్మించారు. అయితే అప్పుడే అది శిథిలావస్థకు చేరుకోవడం ఆశ్చర్యం కలుస్తుంది. ఈ విషయంతోపాటు మరణించిన బాలుని కుటుంబానికి సాయం అందించే విషయమై ప్రభుత్వానికి చినపోతురాజు నివేదిక సమర్పిస్తారు.

రేటు పెంచి అమ్ముతున్న సినిమా టిక్కెట్లు!

నెల్లూరు నగరంలో కొత్తగా విడుదలవుతున్న సినిమాల టిక్కెట్లను విపరీతంగా ధర పెంచి థియేటర్ల యాజమాన్యాలు అమ్ముకొంటున్నాయి. నెల్లూరులో హైక్లాసు టిక్కెట్ ధర 40రూపాయలు. కానీ ఇటీవల విడుదలైన శివాజీ, శంకర్‌దాదా జిందాబాద్ చిత్రాలకు కౌంటర్‌లో 60రూపాయలు లెక్కన రెండు వారాలపాటు వసూలు చేశారు. చిరుత సినిమా టిక్కెట్ అయితే ఏకంగా 70రూపాయలుగా అమ్మారు. ఇక బ్లాక్‌లో టిక్కెట్ల అమ్మకం చెప్పనక్కర్లేదు. నెల్లూరుతో పాటు కావలి, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, ఆత్మకూరు థియేటర్ల యాజమాన్యాలు ఇదే బాటన నడుస్తున్నాయి. వాణిజ్య పన్నుల శాఖ, జిల్లా అధికార యంత్రాంగానికి ఈ వ్యవహారాలేమీ పట్టడం లేదు. లంచాలు మరగడం వల్ల వాణిజ్య పన్నుల శాఖ ఈ విషయమై మౌనంగా వుంటుండటంతో ప్రజలకు సినిమాలు చూడాలంటే పుస్తె బలహీనతను ధియేటర్ల యజమానులు ఈ విధంగా సొమ్ము చేసుకోవడం తగునుగాక తగదు.

ఐఎంఏ నూతన కార్యవర్గం


ఇండియన్ మెడికల్ అసోసియేషన్, నెల్లూరు శాఖ నూతన కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకొన్నారు. అధ్యక్షునిగా చర్మ వ్యాధుల డాక్టర్ సి.శ్రీధర్‌రెడ్డి, మానసిక వైద్యుడు డాక్టర్ శ్రీనివాస తేజను కార్యదర్శిగా, ఛాతివ్యాధుల డాక్టర్ ఎంఎపిపి ప్రసాద్‌ను కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో అంతర్భాగమైన నెల్లూరు మెడికల్ సొసైటీ అధ్యక్షునిగా డాక్టర్ మహంకాళి శివకుమార్, కార్యదర్శిగా డాక్టర్ గంగాధర్, కోశాధికారిగా డాక్టర్ అమరేంద్రనాథ్ రెడ్డిలను ఎన్ను కొన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ వై.సంజీవరావు చెప్పారు.

విజయదశమి శుభాకాంక్షలు
The Training & Development Center run by NRI Professionals
NSP eLEARNING Pvt. Ltd.,
Behind Venkataramana Hotel, Pogathota, Nellore.
Ph: 0861-2315466, 93900 45068
www.nspel.com
- Core Java
- Advanced Java
- C or C++
- VB.net / C#.net
- D.T.P. / Flash
- Oracle
- SQL Server
- Testing Tools
- PGDCA
- ASP.net / ADO.net
- Fundamental, MS-Office, Internet Concepts
- Communication Skills (English) by A.P.State Council of Higher Education
LIVE PROJECTS
Experienced Faculty with Cutting Edge Technologies

బాబా సమోసా
సోమశేఖరపురం,
కళ్యాణి ఫిలింస్ ఎదురుగా
నెల్లూరు. ఫోన్: 2336016
సెల్: 98853 98290
ఎస్.మురళీకృష్ణ

షాట్లు కొనబడును
అపోలో, అదిత్య ద్వారకామాయి, బాబాబగర్, పార్థసారథి, మెలోనారాయణ, తల్పగిరి, ప్రశాంతి, రామకృష్ణ, లక్ష్మీ లే అవుట్లలో మరియు నెల్లూరులోని అన్ని లే అవుట్లలో షాట్లు కొనబడును
ఫోన్: 94412 42452, 93471 10642

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400 తగ్గింపు
గ్రాముకు రూ.50 తగ్గింపు
డైమండ్స్‌పై 7% తగ్గింపు
గోల్డ్ ప్యాలెస్
మండపాలవీధి, నెల్లూరు.
"త్వరలో ప్రారంభం"
నెల్లూరులో దక్షిణాంధ్రలోనే
మరొక అతిపెద్ద గోల్డ్ షాపింగ్ మాల్
* జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్ *


శ్రీ కె.నరసారెడ్డి
ఛైర్మన్ - కెన్నెస్ గ్రూప్, చెన్నై


అభినందన మందారమాల!
చెన్నైలోని ప్రతిష్టాత్మక సంస్థ
ఆంధ్రా సోషల్ & కల్చరల్ అసోసియేషన్
(ఆంధ్రా క్లబ్)
నూతన కార్యవర్గ ఎన్నికల్లో
అధ్యక్షునిగా ఎన్నికైన
శ్రీ కె.నరసారెడ్డి గారికి
శుభాభినందనలు.
ప్యానల్ మొత్తాన్ని భారీ మెజార్టీతో గెలిపించి
చరిత్ర సృష్టించిన శుభవేళ వారి విజయానికి
సహకరించిన మిత్రులు, శ్రేయోభిలాషులందరికీ
మా హృదయ పూర్వక ధన్యవాదాలు.
మీ సోదరుడు
కె.అనిల్‌కుమార్‌రెడ్డి.
నీలాద్రి ప్యాకేజింగ్స్, చెన్నై

వెంకటగిరిలో అపచారం!



నెల్లూరులో ఎస్‌విజి టూర్స్ & ట్రావెల్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి, ప్రక్కన కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వివేకా, టూర్స్ & ట్రావెల్స్ అధినేత తోట మనోహరం వున్నారు.

వెంకటగిరి జాతరలో తిరుమల తిరుపతి దేవస్థాన ధర్మకర్తలు, పూజారులు కలిసి ప్రవర్తించిన తీరు భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసింది. మతాన్ని, దేవుడిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడమే కాదు, ప్రాభవ



ఈ పనేంటి కరుణా?

ప్రదర్శనకూడా సముచితం కాదన్న నిజాన్ని టిటిడి వంటి ఉన్నతస్థాయి దేవస్థాన నిర్వాహకులు కూడా గ్రహించలేక పోవడం దురదృష్టకరం.

పోలేరమ్మ గ్రామదేవత. శక్తి స్వరూపిణి. సాధారణ పూజలు, పునస్కారాలు ఆమెను సంతృప్తి పరచవు. జంతుబలులు, నెత్తుటి అభిషేకాలు, మాంసాహార నైవేద్యం, మద్యపానం వంటివి వెంకటగిరి జాతర లక్షణాలు. ప్రభుత్వం ఎన్ని హెచ్చరికలు చేసినా, జంతు ప్రేమికులు ఎన్ని ఆందోళనలు జరిపినా ఆ ఒక్కరోజు వెంకటగిరిలో వందలాది పొట్టేళ్లు, వందలాది కోళ్ల తల తెగుతుంది. నెత్తురు మడుగులు కడుతుంది. పోలేరమ్మకు విగ్రహం అంటూ వుండదు. అప్పటికప్పుడు మట్టితో బొమ్మ చేసి, పసుపు పూసి, తెచ్చి పెడతారు. ఆమె కొలువుండేది ఒక్కరోజు మాత్రమే. ప్రక్కరోజు సాయంత్రం వూరేగింపుగా తీసుకవెళ్లి, వూరి బయట ఆ బొమ్మకు కాళ్లు, చేతులు విరగగొట్టి, నీళ్లలో కలిపేస్తారు. అమ్మ వారిగా కొలువు వున్న కొద్ది సమయం మాత్రమే ఆమెకు పూజలు జరిగేది. వూరేగింపు సమయంలో అదే అమ్మ వారిని బూతులు తిడతారు. ఇదంతా ఒక విచిత్రమైన గ్రామీణ సాంప్రదాయం. కొన్ని వందలేళ్లుగా వెంకటగిరీయుల నమ్మకం మీద ఆధార పడిన పద్ధతి. పోలేరమ్మకు పూజలు చేసేది కూడా బ్రాహ్మణేతరులు. మామూలు దేవతల వలె మంత్రాలు, స్తోత్రాలు, నైవేద్యాలు వుండవు.

ఇటువంటి గ్రామదేవత జాతరలో, తిరుమల వెంకన్నను జతకలపడం ఏ కోణం నుంచి చూసినా సమ్మతం కాదు. వెంకటగిరిలో తన రాజకీయదర్పం ప్రదర్శించడం కోసం టిటిడి ఛైర్మెన్ కరుణాకరరెడ్డి ఈసారి జాతరకు వెంకటేశ్వరస్వామి పవిత్ర వస్త్రాన్ని


నెత్తుటి అభిషేకం, మాంసాహార నైవేద్యం పెట్టే గ్రామదేవతకు తిరుమల పవిత్ర వస్త్రం సమర్పణ అపచారమని తెలిసినా ఒక్కరు ఎదురు చెప్పక పోవడం కరుణాకర్‌రెడ్డిని చూసి భయపడడమేనా?

తీసుకవచ్చి, అమ్మవారికి సమర్పించారు. తనతో పాటుగా పది పదిహేను మంది తిరుమల పూజారులను కూడా వెంట బెట్టుక వచ్చారు. పోలేరమ్మను సాంప్రదాయబద్ధంగా కొలిచే స్థానిక పూజారులను బయటకు నెట్టి, వీరు గుడిని ఆక్రమించారు. తిరుమలలో చదివే మంత్రాలు, స్తోత్రాలు పఠించారు. కరుణాకరరెడ్డి అంటే, ముఖ్యమంత్రితో సమానమైన కాంగ్రెస్ నాయకుడు. ఆయన ధాటికి ఎదురువెళ్లగల వారు లేరు. జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ కూడా దూరంగా వెళ్లి పోయారు. కొన్ని తరాలుగా పోలేరమ్మను కొలిచే సాంప్రదాయం కల్గిన స్థానిక రాజాలు కూడా ప్రక్కకు తప్పుకున్నారు. నెత్తుటి అభిషేకం, మాంసాహార నైవేద్యం పెట్టే గ్రామ దేవతకు తిరుమల పవిత్ర వస్త్రం సమర్పణ అపచారమని తెలిసినా ఒక్కరు కూడా బదులు పలకలేదు. ఎదురు చెప్పలేదు. దాదాపు రెండు గంటల పాటు పోలేరమ్మ గుడి కరుణాకరరెడ్డి కబ్జాలో వుండి పోయింది.

తిరుమల దేవస్థాన అభివృద్ధికి, వెంకటేశ్వరస్వామి ప్రాశస్త్యాన్ని ప్రజల ముంగిటకు తీసుక వెళ్లడానికి కరుణాకరరెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమైనదే. ఆ విషయంలో వివాదం లేదు. కానీ కొన్ని వందల సంవత్సరాల సాంప్రదాయాలను, స్థానిక ప్రజల నమ్మకాలను భంగపరిచే అధికారం మాత్రం ఆయనకు లేదు. వెంకటేశ్వర స్వామి ఆరాధనకు కూడా కొన్ని పద్ధతులు, నియమాలు, నిష్ఠలు వున్నాయి. మాంసాహారం, నెత్తుటి నైవేద్యాలు వున్న చోటకు ఆ స్వామి సంకేతాలను తీసుకవెళ్లడం తిరుమల గుడికి కూడా అపచారమే కదా? తెలిసి చేశాడో, తెలియక చేశాడో తెలీదుకానీ, కరుణాకరరెడ్డి చేసింది మాత్రం మంచి పని కాదు. మరొకసారి ఇటువంటి దుందుడుకుతనం పునరావృతం కాకుండా జాగ్రత్త పడడం ఆయన బాధ్యత.







పేదలకు ఉపయోగపడని నెల్లూరు పెద్దాస్పత్రి!

వృత్తులలో కెల్లా అతి పవిత్రమైనది వైద్యవృత్తి. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం వచ్చిన వారిని ఆప్యాయతగా పలకరించి, మానవతా దృక్పథంతో వైద్యసేవలు అందించాల్సిన డాక్టర్లు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ వైద్య వృత్తికి కళంకం తెస్తున్నారు.

అనారోగ్యంతో బాధపడే వారికి వైద్య సేవలు అందించాలన్న సంకల్పంతో నెల్లూరు నగరంలో దొడ్ల సుబ్బారెడ్డి దాతృత్వంతో పెద్దాసుపత్రి ఏర్పాటయింది. ఈ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందించాలన్న ధ్యేయంతో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ అన్ని సదుపాయాలు కల్పించింది. రోగులకు అవసరమైన అన్ని పరీక్షలు వైద్యశాలలో జరగాలనే నిబంధన కూడా వుంది. ఎక్స్‌రే, రక్తపరీక్ష, సిటిస్కాన్, హెచ్‌ఐవి, ఆల్ట్రాసౌండ్, ట్రామాకేర్ సెంటర్ తదితర విభాగాలు కూడా ఇక్కడ వున్నాయి.



నెల్లూరు పెద్దాస్పత్రిలో కాజువాలిటి విభాగం.

అంగట్లో అన్నీ వున్నా.. అల్లుడి నోట్లో శని అన్న చందంగా, వైద్యశాలలో అన్ని సదుపాయాలున్నా రోగులకు మాత్రం పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదు. ఏదైనా ప్రమాదం జరిగి చికిత్స కోసం ఇక్కడకు తీసుకొస్తే క్యాజువాలిటీ విభాగంలో విధులు నిర్వహించే డాక్టర్, నర్సులు సకాలంలో స్పందించడం లేదు. దీంతో రోగుల బంధువులు ఆందోళన చెంది డాక్టర్లతో వాదనకు దిగుతున్న సంఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి.

డాక్టర్ల మధ్య సమన్వయం లోపించడం, ఒకరిపై ఒకరు పరస్పర ఆరోపణలు చేసుకోవడం కూడా వైద్యసేవలు అందకపోవడానికి మరోకారణంగా పేర్కొనవచ్చు. ఈ ఆసుపత్రికి ఎక్కువగా ప్రమాదాల కేసులే వస్తుంటాయి. ఎముకలు, నరాలు, కీళ్ల వ్యాధులకు చికిత్స నిర్వహించేందుకు ముగ్గురు డాక్టర్లు వున్నారు. వీరిలో ఒకరు ఆసుపత్రి కోఆర్డినేటర్‌గా వుండగా మిగిలిన ఇద్దరు ఒపిలో వుంటారు.

వీరు ఇక్కడకు వచ్చిన రోగులకు అవసరమైన ఆపరేషన్‌లు, వైద్య సేవలు అందించాలి. అయితే ఇందుకు భిన్నంగా రోగులను తమ ప్రయివేటు ఆసుపత్రికి రప్పించుకుని వేల రూపాయలు ఫీజు తీసుకొని ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నారు. దీంతో ఉచితంగా చేయించుకోవాల్సిన ఆపరేషన్‌లు డబ్బులు ఇచ్చి చేయించుకోవాల్సిన దౌర్భాగ్యం రోగులకు పట్టింది. రోగుల బాధలను పట్టించుకోవాల్సిన వైద్యులు, సిబ్బంది ఎంతబాగా పని చేస్తున్నారో వూహించుకోవచ్చు.

ఈ ఆసుపత్రి నిర్వహణకు ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చుచేస్తున్నా, పేదలకు వైద్య సేవలు నామమాత్రంగా కూడా అందలేదు. ఇక్కడ పారిశుధ్యం, భోజన సదుపాయాలు అధ్వాన్నంగా వున్నాయి. రోగులకు ప్రతిరోజు ఉదయం ఇడ్లీ, పాలు, మధ్యాహ్నం, రాత్రికి భోజనం

ఆస్పత్రిని అభివృద్ధి చేస్తాం!

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకొంటున్నాం. ఎక్స్‌రే ప్లాంట్‌లో ఒకటి చెడిపోయింది. అత్యవసరమైన కేసులనే ఎక్స్‌రే తీయడం జరుగుతుంది. వార్డులో షిఫ్ట్ పద్ధతిలో స్టాఫ్ నర్సులు డ్యూటీలు



చేసే విధంగా నిర్ణయించాం. ఆ విధంగా చేయని వారిపై చర్యలు తీసుకుంటాం. ఆస్పత్రిలో రోగులకుఅవసరమైన తాగునీరు, అవసరమైన మందులను అందుబాటులో వుంచేందుకు కృషి చేస్తున్నాను.

డాక్టర్ జయరాజ్,
పెద్దాస్పత్రి సూపరింటెండెంట్


పెద్దాస్పత్రిలో నిరుపయోగంగా వున్న ఎక్స్‌రే ప్లాంట్.

మిగిలిన సమయంలో ఎంత వెదికినా కనిపించరు. సెలైన్ ఎక్కించిన రోగులు, నొప్పులతో బాధపడే వారి పరిస్థితి ఈ సమయంలో చాలా దయనీయంగా వుంటుంది.

నర్సులు విధులు సక్రమంగా నిర్వహించకపోవడంపై రోగుల బంధువులు ఎవరైనా ప్రశ్నిస్తే వారికి చీదరింపులు, భీత్కారాలు ఎదురవుతుంటాయి. దీంతో చేసేది ఏమీలేక ఆసుపత్రి నుంచి కొందరు డిశ్చార్జి అవుతుండగా, మరికొందరు విధిలేని పరిస్థితులలో ఇక్కడే వుండిపోతున్నారు.

ఏదైనా ప్రమాదానికి గురైనా, లేదా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఈ ఆసుపత్రిలో చేరితే అటువంటి వారికి ముందుగా బిపి, షుగర్, రక్తం గ్రూపు తదితర పరీక్షలను చేయాలి. ఆసుపత్రిలో చేరిన వారం రోజులకు కూడా పై పరీక్షలను చేయడం లేదంటే ఇక్కడ వుండే సరఫరా చేయాల్సివుంది. మూడు పూటల ఆహారం సరఫరా చేస్తున్నప్పటికీ అవి నాణ్యతగా వుండడం లేదు. రుచిపచి లేని భోజనం సరఫరా చేస్తున్నందున రోగులు ఆ భోజనాన్ని తీసుకోకుండా బయట నుంచి తెప్పించుకుంటున్నారు.

గతంలో పలుదఫాలు, కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, జడ్పీచైర్మెన్ కాకాణి

తొరవ 14వ పేజీలో

వైద్య సేవలు బాగా లేవు!



నెల్లూరు ప్రభుత్వాసుపత్రిలో సక్రమంగా రోగులకు వైద్య సేవలు అందడం లేదు. డాక్టర్లు వార్డులకు వచ్చి మందులు, ఇంజక్షన్‌లు ఇవ్వాలని చెప్పినా నర్సులు మాత్రం ఇవ్వడం లేదు. అడిగితే కోపగించుకుంటున్నారు. డాక్టర్లకు చెప్పినా ఫలితం వుండడం లేదు. దీంతో రోగం తగ్గకపోవడం కాకుండా మరింత అనారోగ్యానికి గురవుతున్నాం.

బంగారమ్మ, శ్రీకాకుళం.

ఆస్పత్రిని ప్రక్షాళన చేయాలి!



అవినీతి కూపంగా మారిన జిల్లా ప్రభుత్వాసుపత్రిని ప్రక్షాళన చేయాలి. ఇందుకు ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ముందుకు రావాలి. ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేస్తే వైద్యసేవలు ఏమాత్రం ప్రజలకు అందుతున్నాయో అధికారులకు తెలిసిపోతుంది. నాసిరకం భోజనం పెడుతున్న విషయం సూపరింటెండెంట్‌కు తెలిసినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారు.

కృష్ణయ్య, వేదాయపాళెం.

పెన్నా సిమెంట్ వారి



దసరా శుభాకాంక్షలు

పెన్నా సిమెంట్

పోర్ట్‌లాండ్ స్లాగ్ సిమెంట్

Maruthi Geeta

PENNA CEMENT INDUSTRIES LTD.
SANTHISIKHARA COMPLEX, RAJBHAVAN ROAD, HYDERABAD- 500 082.
PH : 91-40-23328072, 23328074, 23328075. FAX : 91-40-23328073
E.mail : marketing@pennacements.com
www.pennacements.com

34

రావినూతల సువర్ణా కన్నన్

జరిగిన కథ

కావేరి ఆస్తిపాస్తులను జల్సాగా అనుభవిస్తున్న జనార్దన్ దంపతులు లాయర్, పెద్ద మనుషులతో వచ్చిన భార్గవ్‌ను చూసి ఆశ్చర్యపోతారు. కావేరిని బెదిరించి వ్రాయించుకొన్న విల్లు చెల్లదని వచ్చినవారు స్పష్టం చేసేసరికి జనార్దన్, సుమిత్రల ముఖాలు వెలవెలబోతాయి. ఇక చదవండి....

"ఎందుకు ఆస్తిపాస్తులు అప్పగించడానికా!" "ఆస్తిపాస్తులా!.. ఆమెకి ఆస్తిపాస్తులేమిటి!" చిరు చెమటలని తుడుచుకుంటూ అన్నాడు జనార్దన్. "ఇక డ్రామాలు కట్టిపెట్టండి, నాకంతా తెలిసి పోయింది!.. కావేరి అనాథ కాదు. మీరే అనాథలు!" అంటూ తనకి తెలిసిని విషయాలన్నీ చెప్పి కడిగేశాడు విక్రమ్.

కొయ్యబారి పోయిన జనార్దన్ తేరుకొని "సరే! నీకంతా తెలిశాక ఇంక దాచడం ఎందుకు! కావేరి వేల కోట్లకి వారసురాలు. దాన్ని స్వంతం చేసుకుందామని ఇన్ని పాట్లు పడ్డాను. వెంటనే మీరిద్దరూ బయల్దేరి ఇండియా వచ్చెయ్యండి. అన్నీ సమంగా పంచుకుందాం!" అన్నాడు రాజీకొస్తున్నట్లు. "బానే వుంది కానీ... " "ఏం! కావేరి ఒప్పుకోదనా! దాని మొహం! దానికేంతెలుసు. మనం నిప్పుల్లో దూకమన్నా దూకుతుంది!" తేలిగ్గా అన్నాడు జనార్దన్. "నిజమే! కానీ తనుండాలిగా!" "అంటే!" హడలిపోతూ అన్నాడు జనార్దన్. "ఆమె జండా ఎత్తేసింది. ఎక్కడుందో తెలియదు!" అన్నాడు విక్రమ్ అమాయకంగా. "వెళ్లి పోయిందా!" జనార్దన్ గుండె ఆగినట్టయింది. "అవును! చాలా చోట్ల వెతికాం కానీ దొరకలేదు!" "మరి ఈ విషయం నాకెందుకు చెప్పలేదు?" అరిచాడు జనార్దన్. "ఎలాగో అనాథ పిల్లే కదా అని చెప్పలేదు. అదీగాక ఫోన్లు కూడా చెయ్యొద్దన్నారుగా... ఇంక ఆస్తిపాస్తుల మీద ఆశ వదులుకోండి!" అంటూ ఫోన్ పెట్టేశాడు విక్రమ్. భూకంపం వచ్చినట్టు ఒణికి పోయారు జనార్దన్, సుమిత్ర. అప్పుడే ఫోన్ మోగింది. రిసీవర్ తీసి మాట్లాడిన జనార్దన్ మొహం మరింత పాలిపోయింది. "అలాగా! నేనిప్పుడే వస్తున్నాను!" అంటూ ఫోన్ పెట్టేసి కుప్పకూలిపోయాడు. "ఎవరండీ ఫోను?" హడలిపోతూ అంది సుమిత్ర. "రమ ఏదీ?" వాళ్ల ఫ్రెండింటికి వెళ్లింది. ఇవాళ ఆదివారమేగా గడిపొస్తానంది. ఏం!" "అది ఫ్రెండ్ ఇంటికి వెళ్లలేదు!" "మరి!" "....." "చెప్పండీ! ఎక్కడికెళ్లింది! దానికేం ప్రమాదం జరగలేదు కదా!" దాదాపు ఏడుస్తూ అంది సుమిత్ర. "దానికేం ప్రమాదం జరగలేదు. జరిగే ప్రమాదాలన్నీ మనకే!" ఆడపిల్లలా బావురమన్నాడు జనార్దన్. ఆమె మరింత హడలి పోయింది. "విషయం చెప్పకుండా ఏమిటండీ మీ ధోరణి!" అంది అతన్ని పట్టి కుదిపేస్తూ. "రమని, మరి కొందరిని బ్రోతల్ కేసు కింద అరెస్ట్ చేసి తీసికెళ్లారట!" మరోసారి బావురుమన్నాడతను. మొదలు నరికిన మానులా కూలిపోయింది సుమిత్ర. "ఇదంతా నీ మూలానే వచ్చింది! వాళ్లిద్దరికీ వేలకి వేలు డబ్బు ఇచ్చి, ఏం చేస్తున్నారు? ఎక్కడికి వెళుతున్నారు? అనైనా అడక్కుండా... వాళ్లనీస్థితికి తెచ్చావ్! దానికింకా పసి కళలైనా వదల్లేదు. అప్పుడే బాయ్‌ఫ్రెండ్స్ కావాల్సొచ్చింది!... ఇప్పుడేం చెయ్యను! నలుగురికీ నా మొహం ఎలా చూపించను?" నేరమంతా సుమిత్రదే అన్నట్టు ఆవేశంగా అరిచాడు జనార్దన్. "మామయ్యా! ముందు వెళ్లి రమని తీసుకురండి. తర్వాత ఒకర్నొకరు తీరిగ్గా నిందించుకోవచ్చు. బైట మనకి తెలిసిన ఎస్ఐ గారు కూడా నిల్చున్నారు. ఇంక ఆలస్యం చెయ్యకు!" అన్నాడు శశాంక్. అతన్ని చూసి త్రాచుని చూసినంతగా కంగారు పడుతూనే బైటికి పరిగెత్తాడు జనార్దన్.

ఓ ఫ్రెండ్ నించి ఫోన్‌కాల్ అందుకున్న విక్రమ్‌లో కొండంత ఆశ కల్గింది. డెట్రాయిట్‌లో వున్న కొంతమంది ఫ్రెండ్స్‌కి కావేరి ఫోటో ఇచ్చి ఆమె కనిపిస్తే ఫోన్ చెయ్యమని చెప్పడంతో ఓ ఫ్రెండ్ కావేరిని గురించి ఇన్ఫర్మేషన్ ఇచ్చాడు. అంతే బ్రీఫ్‌కేస్ సర్దుకుని ప్రయాణం అయ్యాడు విక్రమ్. "ఎక్కడికి? డెట్రాయిట్టేనా?" అతని చర్యనంతా గమనిస్తున్న మేరీ గంభీరంగా అంది. "అవును!" "జరిగిన అవమానాలు చాల్లేదా?" "అవమానం కాదు, అదృష్టం! కొండంత అదృష్టం కలిసి రాబోతుంది. చూస్తూ చూస్తూ ఎలా వూరుకుంటాను?" నిర్లక్ష్యంగా అన్నాడతను. అతనికేసి పరిశీలనగా చూసిందామె. అతని కళ్లలోని ధనకాంక్ష ఆమెని కలవర పరిచింది. "విక్కీ నీకు ఆవేశమే తప్ప ఆలోచన లేదు. కావేరి వేళ్ల మధ్య నుంచి జారిపోయే నీరు లాంటిది. మళ్లీ ఆ నీటిని చేతిలోకి తీసుకోవడం జరిగే పనికాదు. నామాట విని ఈ ప్రయత్నం మానెయ్యి ఆడ పిల్ల... ఆమెకి నచ్చినవాణ్ని చేసుకోనీ!" అంది బతిమాలుతున్నట్లు. అతను పెద్దగా నవ్వాడు. "ఏమిటి! కావేరి కనిపిస్తే నిన్నొదిలేస్తానని భయపడుతున్నావా?" అన్నాడు వ్యంగ్యంగా. బిత్తరపోయిందామె. ఇంతవరకూ అంత ధైర్యంగానూ, వ్యంగ్యంగానూ ఎప్పుడూ మాట్లాడలేదతను. అది అమాయకత్వమో, మూర్ఖత్వమో అర్థం కావడం లేదామెకి. "నన్నొదిలేస్తావన్న భయం కాదు. నువ్వేమైపోతావో అని కంగారు! ఇది అమెరికా! ఇండియాలో మోసం చేసినట్లు, దొంగసర్టిఫికెట్లు సృష్టించినట్లు ఇక్కడ చెయ్యలేవు. ఆ ప్రయత్నాల్లోనే నువ్వు జైలు పాలవుతావు!" అంది గంభీరంగా. "నేనంత తెలివి తక్కువ వాణ్ని కాదు. కావేరిని కన్విన్స్ చేసి, ఆమెతో సహా ఇండియా వెళ్లిపోతాను. అక్కడ మకుటం లేని మహారాజుగా బ్రతికేస్తాను!" గర్వంగా అన్నాడు విక్రమ్. "ఇండియా వెళ్లిపోతావా! మరి.. నేను, పిల్లలు?" "ఆ బుష్ గాడు నా కొడుకు కాదు. స్వీటీ నా కూతురైనా నాకక్కర్లేదు. తెలిసీ తెలియని వయసులో నామీద వలపన్ని నన్ను చేసుకున్నావ్! నా కన్నా పదేళ్లు పెద్దదానివి. అసలు నీకూ, నాకూ ఏ విషయంలోనూ సంబంధం లేదు!" నిర్మొహమాటంగా అన్నాడు విక్రమ్. మేరీ కళ్లు కోపంతో ఎర్రబడ్డాయి. "విశ్వాసఘాతకుడా! ఎంత మాటన్నావురా! అడ్డగాడిదలా తిరుగుతున్న నీకు జీవితాన్నిచ్చింది నేను! రాజభోగాలను అనుభవించడానికి కారకురాలిని నేను!.... ఆనాడు "నువ్వే దేవతవి, నువ్వే నాప్రాణానివి" అంటూ చచ్చు డైలాగులు చెప్పి ఇప్పుడిలా వాగుతావా? నాకో కొడుకున్నాడనీ, నీకన్నా నేను పెద్దదాన్ననీ ఆనాడు నీకు తెలియదా?" అంది ఇల్లదిరేలా అరుస్తూ. ఆమె ఆవేశానికి క్షణం కంగారు పడ్డాడతను. "సరేలే! జరిగిన వన్నీ ఇప్పుడు తవ్వుకోవడం ఎందుకు! మీలో విడిపోవడాలు కొత్తేం కాదుగా! కావాలంటే నీకు, నాకు సంబంధం లేదని రాసిస్తాను. నువ్వు ఇంకో పెళ్లి చేసుకో!" అన్నాడు గొంతు తగ్గించి. అతన్నో మృగాన్ని చూసినట్టు చూసింది మేరీ. "నేను వెళ్తున్నాను, కావేరి యాక్సప్ట్ చేస్తే తనతో వుంటాను. లేకపోతే నా బతుకు నేను బతుకు తాను!" అన్నాడతను బ్రీఫ్‌కేస్ అందుకుంటూ. "డేడ్! నువ్వెక్కడికీ వెళ్లొద్దు డేడ్! నువ్వులేక పోతే మేం వుండలేం... ప్లీజ్ డేడ్.... నువ్విక్కడే వుండిపో!" ఏడుస్తూ కాళ్లకి అల్లుకుపోయాడు బుష్. అతను మాట్లాడలేదు. అలా అని ఎప్పటిలా బుష్‌ని చీదరించుకుని అవతలికి నెట్టెయ్యనూ లేదు. "చూశావా! వాణ్ని నువ్వంత హేట్ చేస్తున్నా వాడు నువ్వే జీవితం అనుకుంటున్నాడు. నువ్వు కొడుగ్గా చూడకపోయినా నిన్ను వాడు డేడ్‌లాగే చూస్తున్నాడు. ఓ చిన్న పప్పీని పెంచితేనే దానిమీద మనకి పిచ్చి అభిమానం ఏర్పడుతుందే అలాంటిది ఇన్నాళ్లుగా వీణ్ని పెంచుతున్నావ్, డేడ్ అని పిలిపించుకుంటున్నావ్! వాడి మీద రవంత ప్రేమైనా కలగలేదా విక్కీ?" మేరీ గొంతు దుఃఖంతో కంపించింది. తల్లిదండ్రులను చూసి బావురుమంది స్వీటీ. తండ్రి కాళ్లకి చుట్టేసి. "నువ్వెక్కడికీ వెళ్లొద్దు డేడ్!" అని బతిమాలింది. "ఈ పిల్లల మొహం చూసైనా నీ నిర్ణయం మార్చుకో విక్కీ!" అంది మేరీ వేడికోలుగా. అతను వెళ్లి పోతానంటే ఆమెక్కూడా చాలా బాధగా వుంది. "ఓ!కే! ఓసారి వెళ్లి వచ్చేస్తాను!" అంటూ ఆమెకి, పిల్లలకి నచ్చచెప్పాడు. అయితే ఆ మాటలు మనసులోంచి రాలేదని గ్రహించింది మేరీ. "తొందరపడి పీకలమీదికి తెచ్చుకోవద్దు విక్కీ! నీకు మేం నచ్చక వెళ్లిపోతున్నా మమ్మల్ని కాదనుకుని పారిపోతున్నా మేం మాత్రం నువ్వు కావాలనే కోరుకుంటున్నాం. ఇది నీ ఇల్లు! నీ సంసారం. నువ్వు మనసు మార్చుకుని ఎప్పుడొచ్చినా ఈ ఇంటి తలుపులు నీ కోసం తెరుచుకునే వుంటాయి. ఈ ప్రాణాలు నీ రాకకోసం ఎదురు చూస్తూనే వుంటాయి!" అంది ఏడుస్తూ. నానా మాటలు అని, అరుస్తూ తిట్టి, బెదిరించి బతిమాలీ తన దారికి తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తుందనుకున్న భార్య ఇంత బేలగా మాట్లాడడం అతనికి వింతగా అనిపించడమే కాదు మనసుని రవంత బాధ పెట్టింది కూడా. ఎందుకో అతని కళ్లలోనూ నీళ్లూరాయి. అయితే వాటిని కనిపించనీయకుండా జాగ్రత్తపడి, "అలాగే... నాలుగైదు రోజుల్లో వచ్చేస్తాను!" అంటూ బైటికి నడిచి కార్ స్టార్ట్ చేశాడు.. వెనక్కి తిరిగి చూడాలంటే ఎందుకో భయం వేసిందతనికి. పిల్లల ఏడుపులు అతని చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నాయి చాలాసేపు. మనసంతా చికాగ్గా అయిపోయింది. అయినా అతనిలోని ధనకాంక్ష, అతనిలోని మానవత్వాన్ని అవతలకి నెట్టేసింది. ఆఘమేఘాల మీద అన్నట్టు డెట్రాయిట్‌లోని ఫ్రెండింటికి చేరుకున్నాడు. "వచ్చావా! నీకోసమే చూస్తున్నాను..." అంటూ ఆహ్వానించాడు ఫ్రెండ్. "కావేరి ఎక్కడుంది?" ఆతృతగా అడిగాడు విక్రమ్. "చెప్తాను... ముందు ఏదైనా తిందాం రా!" అంటూ అతన్ని డైనింగ్ టేబుల్ దగ్గరికి తీసికెళ్లాడా ఫ్రెండ్. "ఆ పిల్ల ఇక్కడెవరింట్లోనో వుండి చదువుకుంటోంది!" అన్నాడు భోంచేస్తూ. "వాళ్లిల్లెక్కడ?" ఇల్లు సరిగ్గా తెలియదు. కానీ ఆమె రోజూ వచ్చే చోటు మాత్రం తెలుసు! ఆమె అక్కడికొచ్చే టైమ్ కూడా అయింది!" "వెంటనే ఎవరైనా వుంటారా!" "ఒక్కోసారి నలుగురితో కలిసి వస్తుంది, ఒక్కోసారి ఒంటరిగా వస్తుంది. అంతా, గర్ల్‌ఫ్రెండ్సేలే!" నవ్వాడు ఫ్రెండ్. విక్రమ్ కూడా బలవంతంగా నవ్వాడు. "ఇంతకీ ఆ అమ్మాయితో నీకు పనేమిటి?" కుతూహలంగా అన్నాడు ఫ్రెండు. "ఆమె నా భార్య!" "వ్వాట్!" అరిచాడు ఫ్రెండు. "అవును షి ఈజ్ మై వైఫ్!" "మరి... డాక్టర్ మేరీ!" "అదంతా ఓ పెద్ద కథలే. తర్వాత చెప్తాను. ముందు వెళ్దాం పద!" అన్నాడు విక్రమ్. ఇద్దరూ కార్లో కూర్చున్నారు. విక్రమ్ గుండె వేగంగా కొట్టుకుంటుంది. అర గంట తర్వాత కారు ఓ ఇంటికొస్త్త దూరంలో ఆగింది. "అదిగో! ఆ ఇంటికే వస్తుంది, బహుశా అక్కడెవరైనా ట్యూషన్ చెప్తున్నారేమో, చేతిలో బుక్స్ వుంటాయి!" మెల్లగా అన్నాడా ఫ్రెండ్. "ఇప్పుడొస్తుందంటావా!" "వచ్చేసే వుండవచ్చు! వాచ్ చూసుకుంటూ అన్నాడు ఫ్రెండ్. "మరైతే..." "ఆమె రాకపోతే ఇప్పుడొచ్చి తీరుతుంది. వచ్చేస్తే మాత్రం బైటికి రావడానికి కనీసం టు అవర్స్ పడుతుంది. వెయిట్ చేస్తావా!" "ఉఁ! నువ్వెళ్లిపో! కారు తీసికెళ్లిపో! నేనెలాగో వచ్చేస్తాను!" అన్నాడు విక్రమ్. "ఓ! కే! ఆల్‌దబెస్ట్!" అంటూ వెళ్లిపోయాడా ఫ్రెండ్. విక్రమ్ మాత్రం అదురుతున్న గుండెలతో ఆ ఇంటికేసే చూస్తున్నాడు. ఎవరికీ అనుమానం రాకుండా జాగ్రత్త పడుతూ. "ప్చ్! కాస్త ముందొస్తే బావుండేది. వస్తూనే తను కనిపించేది. ఇప్పుడు రెండు గంటలు వెయిట్ చెయ్యాలి!" అనుకున్నాడు అసహనంగా ఇంతలో వెనకనించి గల గలమంటూ నవ్వులు వినిపించి తిరిగి చూశాడు. అంతే అతని కళ్లు తళుక్కుమన్నాయి. కావేరి మరో అమ్మాయితో కలిసి హుందాగా నడిచి వస్తోంది. "హాయ్! కావీ!" అన్నాడు అప్రయత్నంగా. ఆమె తిరిగి చూసింది. అంతకు ముందుకన్నా అందంగా, ఆకర్షణీయంగా వుందామె. అయితే ఆమె కళ్లలో విస్మయం లాంటి భావం తప్ప మరేంలేదు. "కావేరి!.. నీకోసం ఎన్ని చోట్ల గాలించానో తెలుసా!" ఉత్సాహంగా అన్నాడతను. "ఎవరు మీరు?" అంది కావేరి. అతని మొహం చిన్నబోయింది. "సారీ కావీ! నీకింకా నామీద కోపం పోయినట్టు లేదు! నేను కావాలని నీకు అన్యాయం చెయ్యలేదు... ఆ మేరీ..." "స్టాప్! మీ మీద నాక్కోపం ఏమిటి. మీరు నాకు అన్యాయం చేయడమేమిటి, అసలా మేరీ ఎవరు?" చిరాగ్గా అంది కావేరి. "నిన్ను చూసి ఆయనకి సంబంధించిన వాళ్లెవరో అనుకుంటున్నట్టున్నాడే.." పక్క అమ్మాయి నవ్వుతూ అంది. ఆమె పేరు జూలీ. "నో! షి యీజ్ మై వైఫ్!" అరిచినట్టు అన్నాడు విక్రమ్. "వ్వాట్!" "యా! కావేరి నా భార్య!" "వాట్ నాన్సెన్స్ యూవార్ టాకింగ్!" కంపరంగా అంది కావేరి. "కావేరి! జరిగిందానికి నేనెంతో బాధ పడుతున్నాను. నేను పొరపాటే చేశాను. కానీ నీ మీద ప్రేమతోనే చేశాను తప్ప నీకు ద్రోహం చేద్దామని కాదు. శనిగ్రహంలా ఆ రాబర్ట్ రాకపోతే మనకి ఎడబాటు వుండేదే కాదు. నా మాటవిని జరిగిందంతా మర్చిపోయి నాతో వచ్చెయ్యి!" అంటూ ఆమె చెయ్యి పట్టుకున్నాడు. అంతే అతని చెంప ఆమె కొట్టిన దెబ్బతో ఎర్రబడి పోయింది. "యూ రాస్కెల్! ఏంటీ వాగుతున్నావ్! పోలీస్‌స్టేషన్ కెళ్లాలనుకుంటున్నావా! లేక మెంటల్ హాస్పిటల్ నుంచి పారి పోయి వచ్చావా!" అంటూ కాళిలా అరిచింది కావేరి. నిర్ఘాంత పోయాడు విక్రమ్. పిల్లి కూనలావుంటూ, తనతో మాట్లాడ్డానికే హడలిపోయిన ఆనాటి కావేరేనా ఈమె!" అన్న భావం అతని మొహంలో స్పష్టంగా కనిపిస్తోంది. "ఏయ్! ఈ పిచ్చాడితో ఏంటే.. ఇప్పటికే చాలా టైమయింది పద!" అంది కావేరితో పాటు వున్న అమ్మాయి జూలీ. కావేరి కదిలింది. అతను తేరుకుని ఆమెకి అడ్డంగా నిల్చుని "ప్లీజ్ కావేరి! వెళ్లకు నా తప్పులన్నింటినీ ఒప్పుకుంటున్నాను, కావాలంటే మరో చెంపదెబ్బ కొట్టు. అంతే గానీ నన్ను మాత్రం కాద నకు! నేను... మేరీని కాదని వచ్చేశాను. మనం ఇంక ఆ నరకంలో కెళ్లొద్దు. ఇద్దరం కలిసి ఇండియా వెళ్లిపోయి కొత్త జీవితం ప్రారంభిద్దాం!" అంటూ బ్రతిమాల సాగాడు.

"ఈ మేరీ ఎవరే!" వ్యంగ్యంగా అంది జూలీ. "ఈయనగారి మొదటి పెళ్లామేమో!" "అయితే రెండో పెళ్లాం కోసం వెతుక్కుంటూ వచ్చాడంటావా!" "అలాగే వుంది కానీ మిస్టర్! ఇక్కడ నీకు తగ్గ అమ్మాయిలెవరూ లేరు. అలా వెళ్లి వెతుక్కో!" అంది కావేరి హేళనగా.

(సశేషం)

ఆత్మకూరులో మద్యం వ్యాపారుల హవా

ఆత్మకూరు ప్రాంతంలో మద్యం వ్యాపారుల దోపిడీకి అంతుపొంతు లేకుండా పోతుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయాలు జరపాల్సివున్నా ఇక్కడి మద్యం వ్యాపారులు తమకు ఇష్టమైన రేటు నిర్ణయించి ఆ మొత్తానికే అమ్మకాలు సాగిస్తున్నారు. అధిక ధరలకు మద్యం అమ్మకాలు జరుపుతున్నారని ఆత్మకూరు సర్పంచ్ రవీంద్రనాథ్‌రెడ్డి, తహసీల్దార్ వెంకట నారాయణమ్మకు ఫిర్యాదు కూడా చేశారు. ఎంత మంది అధికారులు, నేతలకు విన్నవించుకున్నా మద్యం వ్యాపారులకు అడ్డుచెప్పేవారు లేకుండా పోయారు. మద్యానికి అలవాటు పడ్డ వారి కుటుంబాలు రోజు రోజుకు చితికి పోతుంటే, మద్యం వ్యాపారులు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. జాతిపిత గాంధీజి జయంతి రోజైన అక్టోబర్ 2న మద్యం అమ్మకాలు చేయరాదు. అయితే ఈ నిబంధనలను తుంగలోతొక్కి బాపూజి జయంతి రోజున మామూలు రోజుల్లో జరిగే అమ్మకాల కంటే అధికంగా మద్యం అమ్మకాలు జరిపారంటే మద్యం వ్యాపారులు ఎంతమేర బరితెగించి పోయారో అర్థమవుతుంది. సంబంధిత ఎక్సైజ్ అధికారులు మొక్కుబడిగా వచ్చి మద్యం షాపులకు సీలువేసి చేతులు దులువుకొంటున్నా. ముందుగానే షాపుల యజమానులు అక్రమ నిల్వలను సిద్ధం చేసుకొంటున్నారు. ఇది

అధికారుల ప్రేక్షక పాత్ర

బహిరంగ రహస్యమే అయినా మద్యం వ్యాపారులు విధిలించే లంచాలకు కక్కుర్తిపడిన అధికారులు ఏమీ ఎరుగనట్లు నటిస్తున్నారు. అధిక ధరలకు మద్యం అమ్ముతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కలువాయిలో నీలిచిత్రాలు

కలువాయిలో నీలి చిత్రాల అమ్మకాలు జోరందుకున్నాయి. యువకులను ఆకర్షించేలా వీడియో షాపుల నిర్వాహకులు బూతు సినిమాల సిడీలను తీసుకొని వచ్చి విచ్చలవిడిగా అమ్మకాలు సాగిస్తున్నారు. నీలి చిత్రాలకున్న డిమాండ్‌ను బట్టి ఒక్క సిడి 60 రూపాయల నుంచి 100 రూపాయల వరకు అమ్ముతున్నారు. నిన్న మొన్నటి వరకు సిడిలను అద్దెకు ఇస్తున్న వ్యాపారులు ఎక్కువ ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న నీలి చిత్రాల సిడిల అమ్మకాలు చేపట్టారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తుండడంతో బ్లూ ఫిలింల వ్యాపారం అడ్డూ అదుపు లేకుండా సాగుతోంది. వీటికి తోడు కొత్త సినిమాల పైరసీ వ్యాపారం ఊపందుకొంది. నెల్లూరు నుంచి కొత్తగా విడుదలయిన సినిమాలను సిడిలుగా తెచ్చి వాటిని ఇక్కడి కంప్యూటర్ సెంటర్లలో కాపీ చేయించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. తమ వ్యాపారానికి అడ్డు రాకుండా వుండేందుకు స్థానిక పోలీసులకు ముడుపులు అందిస్తుండడంతో నీలి చిత్రాల వ్యాపారుల జోలికి పోలీసులు వెళ్లడం లేదు. పోలీస్

తొరవ 14వ పేజీలో

నిమ్మకం కోల్పోయిన పోస్టాఫీసులు!

కాయకష్టం చేసి రూపాయి రూపాయి కూడ బెట్టుకుంటే ఆ సగదును సిబ్బందే దిగమింగిన వైనం రాపూరు మండలం గుండవోలు పోస్టాఫీసులో చోటు చేసుకుంది. ఈ గ్రామానికి చెందిన పలువురు పోస్టాఫీసులో ఆర్‌డి కడుతున్నారు. తమ అకౌంట్ల లోని మొత్తాన్ని తీసుకునేందుకు పోస్టాఫీసుకు వెళ్లగా మీ ఖాతాలో డబ్బులు లేవని సిబ్బంది సమాధానం ఇవ్వడంతో హతాశులయ్యారు. దీనిపై విచారిస్తే పోస్టుమాస్టర్ ఖాతాదారుల వద్ద నెల నెల ఆర్‌డి, ఎస్‌బి ఖాతాల్లో నగదు కట్టించుకొని ఖాతాదారుల అకౌంట్ పుస్తకాల్లో రాస్తూ పోస్టాఫీసులోని పుస్తకాల్లో మాత్రం నమోదు చేయకపోవడంతో ఈ గోల్‌మాల్ జరిగింది. ఒకటిన్నర లక్షల రూపాయలు ఈ విధంగా దుర్వినియోగం అయ్యాయి. అయితే డివిజన్ స్థాయి పోస్టల్ అధికారి ఖాతాదారుల వద్దకు వచ్చి మీరేమీ గొడవ చేయవద్దని, మీ డబ్బుకు నేను బాధ్యత వహిస్తానంటూ హామీ ఇవ్వడంతో గ్రామస్తులు విస్తుపోతున్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు మరింత లోతుగా విచారణ జరిపిస్తే మరిన్ని కుంభకోణాలు వెలుగుచూసే అవకాశం వుంది.

మునిగిన వేరుశనగ పంట

అధికారుల అత్యుత్సాహం వేలకందివచ్చే పంటను నిలువునా ముంచి రైతులను నష్టాలపాలు చేసింది. అనంత

గుండవోలులో జనం డిపాజిట్ల స్వాహా!

సాగరం మండలంలోని పాతాళపల్లి, గోవిందపల్లి, చిలకలమర్రి, తదితర గ్రామాలలో పందలాది ఎకరాల్లో రైతులు వేరుశనగ పంటను పండిస్తున్నారు. పంట చేతికందివచ్చే దశలో అధికారులతీరు కారణంగా రైతులు నష్టపోవాల్సి వచ్చింది. సోమశిల జలాలను ఉత్తర కాలువకు విడుదల చేయడంతో లీకేజీల కారణంగా నీరు

తొరవ 14వ పేజీలో

ఆత్మకూరు సర్పంచ్ ఎవరు?

అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా వుంది ఆత్మకూరు పంచాయితీ పరిస్థితి. పేరుకు మేజరు పంచాయితీయైనా పట్టించుకొనే వారు లేకపోవడంతో అనాధలా మారింది. ఆత్మకూరు సర్పంచ్ రవీంద్రనాథ్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంలో తగినశ్రద్ధ వహించలేక పోవడమేగాక, బ్బంది చేత తగినవిధంగా విధులు

ప్రజలెన్నుకొన్న వ్యక్తికి తీరిక లేదు.

ర్వర్తింప జేయడంలోనూ విఫలమయ్యారు. దీనికి తోడు తన అధికారాలన్నింటిని తన బంధువైన మరొక వ్యక్తికి అప్పజెప్పడంతో అనధికార సర్పంచ్ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నాడు. సర్పంచ్ సీటు పక్కనే అతనికి సీటు ఏర్పాటు చేయడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వాటర్ స్కీం, పన్నుల వసూళ్లు, పారిశుధ్య పని వాళ్లు మొత్తం 26 మంది వున్నా విధులకు హాజరయ్యే వారిని వేళ్ల మీద లెక్క పెట్టవచ్చు. మిగిలిన వారు అసలు పని చేస్తున్నారా లేదా అనేది తెలియడం లేదు. వీరిపై అజమాయిషీ చేసేందుకు మరో ముగ్గురు మేస్త్రీలను నియమించినా ఫలితం లేదు. సిబ్బంది పని చేయని రోజున కూడా వేతనాలు చెల్లించాల్సిందేనని సర్పంచ్ హుకుం జారీ చేయడంతో అధికారులు తలలు పట్టుకున్నారు. పన్నుల వసూళ్లు నిలిచి పోవడంతో జీతాలు, కరెంటు బిల్లులు చెల్లించలేని స్థితిలో పంచాయితీ వుంది. వీధి దీపాలు వెలగక పోవడం, చెత్తాచెదారం తొలగించక పోవడంతో దోమల బెడదతో గ్రామస్తులు అల్లాడి పోతున్నారు. బస్టాండులో వున్న మరుగుదొడ్లు పందుల ఆవాసాలుగా మారాయి. సమస్యలతో జనం సతమతమవుతున్నా పాలకవర్గం పట్టించుకోక పోవడం పట్ల ప్రజలు నిరసన తెలుపుతున్నారు.

బోగోలులో గ్యాస్ కోసం తిప్పలు


బోగోలు మండలం విశ్వనాథ రావుపేటలో హెచ్‌పి గ్యాస్ వినియోగదారులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతంగా వున్నాయి. హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ గ్యాస్ బుక్ చేసిన 20 రోజులకు కూడా సిలిండర్లు అందించక పోవడంతో జనం అల్లాడిపోతున్నారు. గృహ అవసరాలకు సప్లై చేయవలసిన సిలిండర్లను ఏజెన్సీ వారు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. హోటళ్లు ఇతరత్రా వ్యాపారులకు అడిగినన్ని సరఫరా చేస్తూ వినియోగదారులకు మాత్రం తగినవ్యవధిలో సిలిండర్లను అందించడం లేదు. బోగోలుకు గతంలో సరఫరా అవుతున్న సిలిండర్లు వినియోగదారులకు సరిపోతుండేవి. ఇప్పుడు కొత్తగా ముసునూరులో సేల్స్ పాయింట్ పెట్టడంతో అటు నుంచి అటే సిలిండర్లు తరలిపోతున్నాయి. డాబా హోటల్ యాజమానులకు అడిగినన్ని సిలిండర్లను ఏజెన్సీ వారు సప్లై చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గృహ అవసరాల నిమిత్తం వినియోగించాల్సిన సిలిండర్లను వినియోగదారులకు అందించకుండా హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ వారు బ్లాక్‌లో అమ్ముకుంటుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప ప్రజల అవస్థలు పట్టించుకోవడం లేదనే స్థానికులు వాపోతున్నారు.

బ్లాక్ మార్కెట్‌కు సిలిండర్లు

జాయింట్ కలెక్టర్ స్పందించి ఏజెన్సీ నిర్వాహకుల అవకతవకలు అరికట్టాల్సి వుంది.

అక్రమంగా మట్టి తరలింపు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తుంది. పేదలన్న వారందరూ గృహవసతి కలిగి వుండాలన్నది ప్రభుత్వ ఆశయం. ఇళ్లు నిర్మించి ఇవ్వడం వల్ల రాబోయే ఎన్నికలలో ఇందిరమ్మ పథకం కింద లబ్ధి పొందిన వారందరూ తమ పార్టీకి ఓటేస్తారని భావించిన కాంగ్రెస్ పార్టీ ఇళ్ల నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపడుతుంది. ఇందిరమ్మ ఇళ్ల వల్ల మట్టికి బాగా గిరాకీ ఏర్పడింది. దీంతో కాంట్రాక్టర్లు మట్టికోసం ప్రభుత్వ భూముల్లో త్రవ్వకాలు సాగిస్తున్నారు. కోవూరు మండలంలోనూ అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. వడుగుపాడులో 3.5 ఎకరాల భూమిని ప్రభుత్వం 173మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికై అంద జేసింది. అయితే కాంట్రాక్టర్లు ప్రభుత్వ భూమిలో అక్రమంగా మట్టిని తరలిస్తుండడంతో విషయం తెలుసుకున్న రెవిన్యూ కార్యదర్శులు వెంకురెడ్డి, రామ్మూర్తిలు అక్కడకు చేరుకొని మట్టిని తవ్వుతున్న ప్రొక్లెయిన్‌ను సీజ్ చేశారు.



శ్రీ షిర్డి సాయిబాబా వారి మహా సమాధి విజయదశమి మహోత్సవములు

21.10.2007తేది ఆదివారం నుండి 23.10.2007 మంగళవారం వరకు ప్రతి రోజూ ఉ॥ 7.00 గం॥ల నుండి బాబా వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, సహస్రనామ పూజలు చేయబడును.

పై పూజలలో పాల్గొనగోరు భక్తులు మందిర గుమస్తా వద్ద రూ.50/-లు చెల్లించి రశీదు పొంది పై పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి బాబా వారి కృపకు పాత్రులగుదురని ఆశిస్తున్నాము.

గమనిక : ప్రతి రోజూ షిర్డి హారతులు ఉండును.
ప్రతి రోజూ సాయంత్రం 7-00 గం॥ల నుండి సాంస్కృతిక కార్యక్రమములు వుండును.

కార్యవర్గము

శ్రీ షిర్డి సాయిబాబా మందిరము

గాంధీనగర్, ట్రంకురోడ్డు, నెల్లూరు. ఫోన్: 2327771



ఇటలీ బంగారు బొమ్మలు

బొమ్మలంటే కేవలం చిన్నారులకు మాత్రమే పరిమితమైనవి కావు. చిన్నారులు బొమ్మలంటే ఇష్టపడ్డా ఇంటిలో అలంకరించుకొనేందుకు బొమ్మలనేవి ఎంతో అందంగా వుంటాయి. దసరా పండుగకు బొమ్మల కొలువులు నిర్వహించడం అనేది అనాదిగా వస్తున్న ఆచారం. ఎవరికి వారు తమకు తోచిన విధంగా, తమకు అందుబాటులో వున్న బొమ్మలను వినియోగించి బొమ్మల కొలువు జరుపుతుంటారు. మామూలు రోజుల్లో బజారులో దొరికే అందమైన వివిధ రకాల బొమ్మలను కొనుగోలు చేసి కప్ బోర్డులలో అలంకరించుకొంటుంటారు. అందులోనూ దసరా ఉత్సవాలు రావడంతో బొమ్మల కొలువులు జరిపేందుకు ప్రతి ఒక్కరూ రకరకాల బొమ్మలను కొనుగోలు చేస్తుంటారు. దీనిని దృష్టిలో వుంచుకొని వ్యాపారులు దేశంలో వివిధ ప్రాంతాలలో తయారయ్యే బొమ్మలతో పాటుగా ఇటలీ నుంచి దిగుమతి చేసుకున్న బొమ్మలను కస్టమర్లకు అందుబాటులో వుంచుతున్నారు. ఇలాంటి వాటిలో చెప్పుకోదగినవి బంగారు పూత వేసిన ఇటాలియన్ బొమ్మలు. గౌతమబుద్ధుడు, వినాయకుడు, వెంకటేశ్వరస్వామి, హనుమంతుడు, శ్రీరామపట్టాభిషేకం బొమ్మలకు తోడు లాఫింగ్ బుద్ధ, గుర్రాల బొమ్మలు చూపరులను ఆకర్షించేలా బంగారు మెరుపుతో ధగధగ లాడుతున్నాయి. కళాకారుల నైపుణ్యం అణువు అణువునా తొణికిసలాడే ఈ గోల్డ్‌కోటెడ్ బొమ్మలు ట్రంకురోడ్డులోని బసోటా కేక్స్ వద్దన గల మహతి గిఫ్ట్ పార్కులో అందుబాటులో వున్నాయి. బంగారు బొమ్మలను తలపించేలా వుండే ఈ ఇటాలియన్ బొమ్మల విలువ ఐదు వందల రూపాయల నుండి వెయ్యి రూపాయల ధరల్లో దొరుకుతున్నాయి. వెరైటీ బొమ్మలను, ఇంపోర్టెడ్ బొమ్మలను కావాలనుకొనేవారు మహతి గిఫ్ట్ పార్కులో దొరికే గోల్డ్‌కోటెడ్ బొమ్మలను కొనుగోలు చేయవచ్చు.

ఇంతుల తీవీ పెంచే వడ్డాణాలు





మహిళలకు బంగారంపై తీరని మక్కువ. ఎంత బంగారం వున్నా ఎన్నో మోడల్స్ నగలు వున్నా ఎప్పటికప్పుడు కొత్తవాటిని, మనసుకు నచ్చిన వాటిని కొనుగోలు చేసేందుకు ఇష్టపడుతుంటారు. హ్యాండ్‌మేడ్ నగలతోపాటు మిషన్ తయారీ నగలు వివిధ డిజైన్లలో మహిళలను ఆకట్టుకొనేలా మార్కెట్‌లోకి వస్తున్నాయి. నేటి ఫ్యాషన్ ట్రెండ్‌కు తగినట్లు లేటెస్ట్ డిజైన్లు మగువల మనసు దోచుకుంటున్నాయి. ఎన్ని కొత్త రకాలు వచ్చినా పాతతరం నగలకు, డిజైన్లకు ఇప్పటికీ డిమాండ్ తగ్గడం లేదు. ఆ కోవలోకి చెందినవే వడ్డాణాలు. రాచరిక వ్యవస్థ నుంచి బంగారు వడ్డాణాలకు నగలన్నింటిలోకెల్లా ఒక ప్రత్యేక స్థానం వుంది. ఎన్ని నగలున్నా ఎంత ఖరీదైన ఆభరణాలు వున్నా వడ్డాణం ప్రాముఖ్యత, ప్రాధాన్యత వడ్డాణానిదే. తరాలు మారినా, నవతరం పాశ్చాత్య పోకడలపట్ల మక్కువ చూపుతున్నా పెళ్లిళ్లు, పేరంటాలు, పండుగలంటే ప్రతిఒక్కరూ, ముఖ్యంగా యువతులు వడ్డాణం ధరించేందుకు ఉత్సుకత ప్రదర్శిస్తారు. ఈ వడ్డాణాలలో పలు రకాలైన మోడల్స్‌ను మహిళల ఆసక్తిని దృష్టిలో వుంచుకొని తయారుచేసి అందిస్తున్నారు నెల్లూరు మండపాలవీధిలోని జైన్ సిల్వర్ ప్యాలెస్ నిర్వాహకులు. నమ్మకమైన బంగారాన్ని అందిస్తూ అనేక సంవత్సరాలుగా ఖాతాదారుల

కొరవ 14వ పేజీలో







గృహాలంకరణకు పూసల కర్టెన్లు!





ఇళ్ల అలంకరణల్లో ఇంటీరియర్ డెకరేషన్స్‌కు ఎంతో ప్రాధాన్యత వుంది. మన ఇళ్లను మనం ఎంత అందంగా అలంకరించుకొంటే, అంత మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సొంతం చేసుకొనే అవకాశం కలుగుతుంది. దీనికోసం ఎవరి అభిరుచులకు తగినట్లుగా వారు ఈ అలంకరణలు చేసుకొంటుంటారు. అందమైన భవంతులకు, పెద్దపెద్ద హోటళ్లు, కార్యాలయాలకు బాగా అందాన్ని తెచ్చే ఇంటీరియర్ డెకరేషన్స్‌తో ప్రధాన పాత్ర పోషించేవి కర్టెన్లే. కిటికీల దగ్గర నుంచి ద్వారాలవరకు శోభాయమానంగా వుండే కర్టన్లను అలంకరించుకోవడం అనేది సర్వసాధారణం. అయితే ఈ కర్టెన్లలోనూ విభిన్న రకాలు ఆయా వ్యక్తుల అభిరుచులను ప్రస్ఫుటింపజేస్తాయి. మామూలు క్లాత్‌ను కర్టన్లుగా తయారుచేసి కిటికీలకు, తలుపులకు వాడుతుండటం సహజంగా జరుగుతుంటుంది. అయితే ఈ కర్టన్ల తయారీలోనూ పలురకాల మోడల్స్ వస్తున్నాయి. క్లాత్ కర్టన్ల స్థానంలో కొత్తగా చైనాలో తయారైన పూసల కర్టన్లు ఇప్పుడు ఎక్కువగా గృహాలంకరణలో అగ్రభాగాన వుంటున్నాయి. పూర్తిగా పూసలను ఉపయోగించి తయారుచేసే ఈ కర్టన్లు వినియోగించినట్లయితే ఆయా భవనాలు, డ్రాయింగ్ రూమ్‌లు, బెడ్‌రూమ్‌లు మరింత కలర్‌ఫుల్‌గా అందంగా కనపడతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. రకరకాల ఇంపోర్టెడ్ పూసలను వాడి తయారుచేసిన కర్టన్లు చాలా ఆకర్షణీయంగా వుంటున్నాయి. గురిడు పూసలు, బాదంపప్పు రూపంలో వుండే పూసలతో తయారైన ఈ కర్టన్లను తగిలించినట్లయితే ఇంటిలో కొంత పార్టీషన్ చేసినట్లుగా కనపడడంతోపాటు కళాత్మకంగానూ వుండటంతో వీటిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ముఖ్యంగా గ్లాస్‌డోర్స్ వద్ద ఇవి మరింత అందంగా వుంటాయి. ప్లాస్టిక్ ఫ్రేమ్‌లో అమర్చి వుండే ఈ ఇంపోర్టెడ్ పూసల కర్టన్లు మూడు వందల యాభై రూపాయల నుండి ఏడు వందలకుపైగా ధరల్లో మహతి గిఫ్ట్ పార్కులో లభ్యమవుతున్నాయి. తమ ఇళ్లను మరింత అందంగా తీర్చిదిద్దు కోవాలనుకొనేవారు ఈ పూసల కర్టన్లను కొనుగోలు చేయవచ్చు.




దోమల ఉత్పత్తి కేంద్రాలు ఈ నంట కాల్వలే.

దోమలు బాబోయ్... దోమలు!

నెల్లూరు నగరప్రజలను దోమలు ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నాయి. ఎక్కడాలేని కొత్త కొత్త రోగాలను తెచ్చి పెడుతున్నాయి. హాస్పిటళ్లు కిటకిటలాడేట్లు చేసి డాక్టర్లు లక్షాధికారులయ్యేందుకు సహకరిస్తున్నాయి. నగరంలో దోమల విజృంభణకు పంట కాల్వలు ప్రధాన కారణమని చెప్పుకోవచ్చు. ఈ కాల్వలన్నీ దురాక్రమణలు జరిగి డ్రైనేజి కాల్వలయ్యాయి. వీటిలోనే జనం చెత్తాచెదారాలు సమస్తం విసిరేస్తుండడంతో పారుదల లేక ఎక్కడికక్కడ నిలబడిపోయి దోమల ఉత్పత్తి కేంద్రాలవుతున్నాయి. వన్‌టౌన్‌లోని చిన్నబజారు, పెద్దబజారు, కోటమిట్ట, మూలాపేట, సంతపేట, ములుముడి బస్టాండ్‌తో పాటు మద్రాస్ బస్టాండ్, ట్రంకురోడ్డు, పొగతోట, రామలింగాపురం, హరనాధపురం, బాలాజీనగర్, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం ప్రాంతాల్లోని డ్రైనేజీలను కార్పొరేషన్ శానిటరీ వుద్యోగులు ప్రతిదినం శుభ్రం చేయకపోవడం వల్ల ఇక్కడా దోమలు మహా బ్రహ్మాండంగా ఎతికి పోతున్నాయి. చెత్తా చెదారాలను కార్పొరేషన్ ఎప్పటికప్పుడు తొలగించక పోవడంతో ఇక్కడా దోమలు తెగ పెరిగి పోతున్నాయి. చేపలు, మాంసం అమ్మే దుకాణాలు, టెంకాయలు అమ్మే దుకాణాలు, కూరగాయలు అమ్మే దుకాణాల వద్ద మరుగుకు దోమలు బాగా వృద్ధి చెందుతున్నాయి. నగర ప్రజలు దోమల మూలంగా జ్వరాలు, నానా రకాల కొత్త జబ్బులు తెచ్చుకొంటున్నా పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకొనేవారు లేరు. నెల్లూరు నగరంలోనే దోమల నియంత్రణకు వాడే ఆల్‌అవుట్లు, జెట్లు, మస్కిటో కాయిల్స్ కోసం జనం నెలసరి కోటి రూపాయలు ఖర్చు పెడుతున్నారంటే దోమల బాధ ఏ విధంగా వుందో అర్థం చేసుకోవచ్చు. ప్రజారోగ్యాన్ని పాడుచేసే దోమల పనిపట్టాల్సిన బాధ్యత కార్పొరేషన్, వైద్య ఆరోగ్య శాఖలకు లేదా?

రంజాన్ ప్రార్థనల్లోనూ రాజకీయం!



నమాజ్ కంటే నాయకులెక్కువ కానే కాదు!

నెల్లూరులో జరిగే ప్రతి కార్యక్రమాన్ని తనకు అనుకూలంగా మలచుకోవడంలో నిష్ణాతుడు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. 14వ తేదీ రంజాన్‌ను పురస్కరించుకొని బారాషాహిద్ దర్గా వద్ద నున్న ఈద్గా వద్దకు కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, రాష్ట్ర మంత్రులు రామనారాయణరెడ్డి, రత్నాకరరావు, జడ్పీ చైర్మెన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాధయ్య, జిల్లా కలెక్టర్ రవిచంద్రలను తీసుకొని వచ్చి నమాజును భగ్నం చేసే విధంగా సన్మానాలకు మళ్లు కోవడంతో ఈద్గా మైదానంలో వున్న ముస్లిం సోదరులు తీవ్ర నిరసన తెలిపారు. అనుకోకుండా ఎదురుదెబ్బ తగలడంతో ఎమ్మెల్యే సరికొత్త అనుచరులు కార్పొరేటర్ సందానిభాష, మాజీ కౌడీషీటర్ షమ్మి జనాన్ని దబాయించే ప్రయత్నం చేసినా అది వికటించింది. దీంతో ఇమామ్ అబూబకర్ 'దువా' మొదలెట్టక తప్పలేదు. సహజంగా ఈద్ నమాజ్ కార్యక్రమం 11గంటలకు మొదలయ్యి 12గంటలకు ఈద్గాలలో ముగిసిపోతుంది. తాము కబ్జా చేసిన భూములను ఎమ్మెల్యే సహాయంతో రక్షించుకొనే కార్యక్రమంలో ఆయన భక్తులుగా మారిన సందాని బాష, షమ్మి ఈద్గా కమిటీపై పత్తిదిచేసి మంత్రులొస్తున్నారని ఇమామ్ చేత ఉపన్యాసాన్ని పాడిగింపజేశారు. అప్పటికి ఇమామ్ అబూబకర్ సమావేశ ప్రాంగణానికి వచ్చిన మంత్రులను చూసేందుకు తలలు తిప్పిన ముస్లింలను ఉద్దేశించి మీరెందుకు 'సైతాన్ల' మాయలో పడతారని వ్యాఖ్యానించారు. సహజంగా ముస్లిం

తొరవ 14వ పేజీలో

గబ్బు పట్టిన వైద్య ఆరోగ్య శాఖ



డిఎం అండ్ హెచ్‌ఓ ఆఫీసులో లంచాల జమానా.


జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలో డిఎం అండ్ హెచ్‌ఓ, సిబ్బంది మధ్య ఏర్పడిన విభేదాల కారణంగా ఆశాఖ పరువు పెన్నానదిలో కలిసిపోయింది. అవినీతి అక్రమాలకు అడ్డా అయిన ఈ శాఖపై ఉన్నతాధికారులు పట్టుకోల్పోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. గతవారం డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ ఆనంద్, కార్యాలయ పాలనాధికారిణి చంద్రకాంతమ్మ, మరికొంత మంది సిబ్బందికి ఆర్థిక వ్యవహారాలలో జరిగిన లోటుపాట్లపై మెమోలు జారీచేశారు. దీంతో అగ్గి మీద గుగ్గిలమైన వీరు డాక్టర్ అనంద్‌ను పరుష పదజాలంతో తిట్టడంతో మనఃస్థాపం చెందిన ఆయన మూడవ నగర పోలీస్ స్టేషన్‌లో వీరిపై ఫిర్యాదు చేశారు. ఇటీవలే డిఎం అండ్ హెచ్‌ఓ అయిన డాక్టర్ ఆనంద్ గతంలో నెల్లూరులో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓగా పనిచేసేవారు. సిబ్బంది పని తీరు పరిశీలనతో పాటు, ఫిర్యాదులపై విచారణలు చేసేవారు. ఈ క్రమంలో సిబ్బంది నుంచి మామూళ్లు బాగా గుంజేవారు. కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించిన ఎ.ఎన్.ఎం నర్సులను పర్మినెంట్ చేయడంలోనూ కోరిన చోటికి బదలీ చేయడంలోనూ డాక్టర్ ఆనంద్ నగదు తీసుకొన్నట్లు ఆరోపణలున్నాయి. డిఎంఅండ్‌హెచ్‌ఓనే నేరుగా మామూళ్లు తీసుకోవడంతో చంద్రకాంతమ్మ ఆమె వర్గీయులైన అధికారులకు కడుపు మండిపోయింది. మామూళ్లు పంచుకోవడం వ్యవహారంలోని గొడవే ఇంతవరకు పోయిందంటున్నారు.

జిల్లావైద్య, ఆరోగ్యశాఖలో ఇటీవల జరిగిన పదోన్నతుల వ్యవహారంలోనూ

తొరవ 14వ పేజీలో

భార్యను చంపిన భర్త!

నగరాన్ని ఆనుకొని వుండే బుజబుజనెల్లూరు భగత్‌సింగ్ కాలనీలో 12వ తేదీ భార్యను భర్త అతి కిరాతకంగా కత్తితో నరికి చంపిన ఘటన సంచలనం సృష్టించింది. దగదర్తి మండలం సున్నపుబట్టి గ్రామానికి చెందిన వెంకటరమణమ్మకు వివాహమయ్యాక ఆమె భర్త వదిలేశాడు. దీంతో తల్లితో కలిసి వచ్చి బుజబుజనెల్లూరులో స్థిరపడింది. ఇక్కడ గుంజి రాంబాబు అనే లారీడ్రైవర్ పరిచయమయ్యాడు. ఇద్దరి మధ్య పరిచయం ప్రేమగా మారి జొన్నవాడ కామాక్షమ్మ సన్నిధిలో పెళ్లికూడా చేసుకున్నారు. కొన్నాళ్లు వీరి సంసారం సజావుగానే సాగింది. భార్యకు బయటనుండి ఫోన్లు రావడం తట్టుకోలేకపోయాడు. ఆమెను సెల్‌ఫోన్ వాడొద్దని చెప్పాడు. వెంకటరమణమ్మ నిరాకరించడంతో 12వతేదీ ఇద్దరూ గొడవ పడ్డారు. ఈ సందర్భంగానే ఆమెను మచ్చుకత్తితో తలపైన నరికాడు. ఆమె అక్కడికక్కడే ప్రాణాలు వదలడంతో మృతదేహాన్ని పరుపులో చుట్టి ఇంటికి తాళాలు వేసుకొని వెళ్తుండగా స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పజెప్పారు. తాను అనుమానంతో భార్యను చంపినట్లు రాంబాబు పోలీసుల ఎదుట ఒప్పుకున్నాడు. ఈ మేరకు బుధవనగర పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



పోలీసు అధికారుల సంఘం కార్యాలయం తాళాలు తీస్తారా?

పోలీసు అధికారుల సంఘంపై మరో వేటు!

జిల్లా పోలీసు అధికారుల సంఘానికి, పాత ఎస్పీ లక్ష్మీరెడ్డికి ఉప్పు నిప్పన్న సంగతి అందరికీ తెలుసు. లక్ష్మీరెడ్డి ఎస్పీగా పనిచేసిన పదినెలల్లో జిల్లాలో పోలీసు అధికారుల సంఘాన్ని దరిదాపులు పీకనొక్కేంత పనిచేశారు. బదలీ అయివెళ్తూ కూడ ఆ సంఘ నాయకుల సర్వీసు రిజిస్టర్‌లో తనకిష్టమొచ్చినట్ల వ్రాసి వెళ్లారు. లక్ష్మీరెడ్డి మొదట తన తాట తీస్తానన్న జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీహరిపై ఫోర్జరీ కుల ధృవీకరణ సర్టిఫికేట్ దాఖలు చేశాడన్న కేసు మోపి ఉద్యోగం నుంచి సస్పెండ్ చేసి జైలుకు పంపారు. ఆ తర్వాత ఆ సంఘం రాష్ట్ర శాఖాధికారి గంగాధర్‌పై ఎసిబి దాడులకు ఉసిగొల్పి ఆయన్ను జైలు పాలయ్యేలా చేశారు. వీరిద్దరిని బైయిల్‌పై తీసుకురాను ప్రయత్నించిన కానిస్టేబుల్ ప్రసాద్‌ను డిప్యూటేషన్‌పై హైదరాబాద్‌కు బదిలీ చేశారు. మళ్లీ సంఘ నాయకుడైన కానిస్టేబుల్ భార్యని వేధిస్తున్నాడన్న నెపంతో కటకటాల వెనక్కు పంపారు. లక్ష్మీరెడ్డికి దొరకకుండా తప్పించుక తిరిగిన పోలీసు అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు లక్ష్మి నరసయ్య, శేషయ్యలను వదలక గుంతకల్ రైల్వే పోలీస్ స్టేషన్‌కు బదలీ చేయడంతో వారు కోర్టు

తొరవ 14వ పేజీలో



మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారం ఇతరులకు సాయం చేయడానికి ప్రయత్నించండి. వీలుకాదనుకున్న పనులన్నీ సాధిస్తారు. రుణబాధలు తీరుతాయి. శత్రువులు అణిగివుంటారు. అయినా అలసట, త్రిప్పట వుంటుంది. సంతాన సుఖం లేనివారికి సద్వార్తాశ్రవణం వుంటుంది. శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు ఎదురవ్వచ్చు. సమాజంలో గౌరవాభిమానాలు పెరుగుతాయి. ఇతరుల్ని విమర్శించవద్దు.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

సమయోచిత బుద్ధి వల్ల బాగా నెట్టుకొస్తారు. కుటుంబంలో శుభకార్య నిర్వహణ వుంటుంది. సోదరులతో సఖ్యత వుంటుంది. సంతానం యొక్క భవిష్యత్తుకు మంచి ప్రణాళికలు నిర్వహిస్తారు. వివాహాదులు నిర్ణయం కావచ్చు. జీవిత విధానంలో ముఖ్యమైన పరిణామాలు ఏర్పడుతాయి. మంచి నిర్ణయాలు తీసుకొంటారు. చుట్టుప్రక్కల గౌరవ మర్యాదలు పెరుగుతాయి. ప్రభుత్వం నుండి ఆదాయ సూచన.



మిథునం
(మృగశీర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

వాహనాలు కొనడం జరుగుతుంది. ఇన్నాళ్లు రకరకాల ఆటంకాలతో ఆగిన పనులన్నీ ఒకమోస్తరుగా జరిగిపోతాయి. కుటుంబసభ్యులతో హుషారుగా కాలక్షేపం చేస్తారు. భార్యాభర్తల మధ్య సత్సంబంధాలుంటాయి. కొంత డబ్బు వెనుకవేస్తారు. అప్పులు తీరుస్తారు. ఎదురుచూసిన డబ్బు చేతికందుతుంది. ఆత్మవిశ్వాసం, నూతనోత్సాహం పెంపొందుతుంది. అయినా కొన్ని సందర్భాల్లో వత్తిడి తప్పదు.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

సమాజంలో గౌరవ మర్యాదల పెంపుదల. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్త. ప్రమాదాలు పొంచి వున్నాయి. ఆస్తి పంపకాల గొడవలు ఒక కొలిక్కి వస్తాయి. భార్యాభర్తల నడుమ చిన్న చిన్న సమస్యలు, మనస్తాపాలు చోటు చేసుకొంటాయి. అనుకొన్న రీతిలో ధనాదాయం. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రాప్తి అవకాశాలు. భాగస్వాములతో జాగ్రత్త అవసరం. తోటి విద్యార్థుల సాయంతో చదువు ప్రణాళికాబద్ధంగా సాగుతుంది.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

సమయోచిత బుద్ధితో పనుల్లో విజయాన్ని సాధిస్తారు. భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. కుటుంబసభ్యుల మధ్య సహాయ సహకారాలుంటాయి. త్రిప్పట వున్నా పనులు నిర్వహిస్తారు. సంతానానికి సంబంధించిన పనులు చక్కబెడతారు. నూతన వస్త్రాభరణాలు లభిస్తాయి. తల్లి ఆరోగ్యం కుదుటపడుతుంది. ప్రభుత్వసంబంధిత కార్యాలు విజయవంతమౌతాయి. చాలా రోజులుగా నిలచిపోయిన దైవకార్యాల్లో పాల్గొంటారు.



కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

ఆరోగ్య లోపావకాశాలు లేవు. భార్యాభర్తల నడుమ చిల్లర తగవులు మటుమాయమౌతాయి. కోర్టు కేసుల్లో గెలుపు అవకాశాలున్నాయి. సంతానానికి వివాహం, నిశ్చయమవవచ్చు. విద్యార్థులకు పై చదువులకు చక్కని అవకాశాలు లభిస్తాయి. చెడు కలలు, కడుపునొప్పి ఇబ్బంది పెడతాయి. సమాజంలో పెద్దలతో పరిచయమేర్పడుతుంది. వ్యాపారులకు దొంగచాటు పోటీలుంటాయి. ఖాతాదారుల నాడి జాగ్రత్తగా పసిగట్టాలి.

వారఫలాలు

తేది 20-10-2007 నుంచి 26-10-2007 వరకు తులలో రవి, బుధులు; సింహంలో శుక్ర, శని, కేతువులు; మిథునంలో కుజుడు; వృశ్చికంలో గురువు; కుంభంలో రాహువు; మకర, కుంభ, మీన, మేషాల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

20తేది మహర్దమి, ఆయుధపూజ.
21తేది విజయదశమి.

శుభ ముహూర్తాలు

21తేదీ నవవస్త్రాభరణ ధారణాదులకు తులలగ్నాన ఉదయం 7.00-8.30గం॥ల మధ్య 21, 25తేదీల్లో వివాహాదులకు వృషభలగ్నాన రాత్రి 7.30-8.30 గం॥ల మధ్య శుభ ముహూర్తాలున్నాయి.

అక్టోబర్ తిథులు
ఆశ్వయుజ శుద్ధ


20	శని	నవమి	రా.11.57గం.ల వ
21	ఆది	దశమి	రా.12.59గం.ల వ
22	సోమ	ఏకాదశి	రా.11.12గం.ల వ
23	మంగళ	ద్వాదశి	రా.8.42గం.ల వ
24	బుధ	త్రయోదశి	సా.5.37గం.ల వ
25	గురు	చతుర్దశి	మ.2.04గం.ల వ
26	శుక్ర	పౌర్ణమి	ఉ.10.15గం.ల వ

పి.ఎం.గోపాలాచారి
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com



తులా
(చిత్త 3,4పా., స్వాతి, విశాఖ1,2,3 పా.)

మీకు అత్యంత ప్రియమైన వారికి సహాయపడుతారు. ధనాదాయం బాగుంటుంది. అనుకొన్నవి అనుకొన్న రీతిలో సాధిస్తారు. ధనాదాయం పెంచడానికి పథకాలు తయారు చేస్తారు. సంతానాన్ని ఎదురుచూచే దంపతులకు ఆ భాగ్యం లభించే సమయం. ప్రభుత్వ కార్యాలయాల నుండి వుంటూ వచ్చిన అడ్డంకులు తొలగుతాయి. గృహ నిర్మాణం లేదా రిపేర్లు చేయించడం వుంటుంది.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

తీర్థయాత్రల్లో తప్పక పాల్గొంటారు. అనవసరపు వివాదాల్లో చిక్కుకొంటారు. అలసట త్రిప్పట వుంటుంది. ధనాదాయం బాగుంటుంది. పాత అప్పులు తీరుస్తారు. సంతానం యొక్క అభివృద్ధి ఆనందాన్నిస్తుంది. బంధువులతో గొడవలు, సమస్యలుంటాయి. వాహనాలు వడిపే సమయంలో జాగ్రత్త అవసరం. వ్యాపారులు చక్కని పథకాలతో పోటీలనెదుర్కొని లాభాలనార్జిస్తారు. విదేశీ వ్యాపారులకు మంచి సమయం.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

చిన్న చిన్న అడ్డంకులున్నా పనులు సాగుతాయి. ఉద్యోగులు తోటివారిని విమర్శించడం మంచిది కాదు. కుటుంబ మొదలైన అప్పుల నుండి విముక్తి లభిస్తుంది. సమాజంలో పెద్దల సాయం కలసి వస్తుంది. వారసత్వపు ఆస్తులు సంక్రమిస్తాయి. కుటుంబసభ్యుల మధ్య సుఖసంతోషాలు నెలకొంటాయి. నూతన కార్యక్రమాల్లో మనసు పోనిస్తారు. తెలివితేటలు చక్కగా రాణిస్తాయి. మోసగాళ్లను గుర్తిస్తారు.




మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

సంఘంలో గౌరవ మర్యాదలు ఇనుమడిస్తాయి. పదవులనలంకరిస్తారు. వివాహం కోసం ఎదురు చూచేవారికి వివాహ వకాశాలు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు. ప్రయాణాలు లాభాన్ని, సంతోషాన్ని సంతరిస్తాయి. రాజకీయులకు, కళాకారులకు, ప్రోత్సాహకరమైన కాలం. పోటీల్లో విజయం సాధిస్తారు. ఇంతకు ముందుండిన ధనలోపం తీరుతుంది. అలాగే ఖర్చు కూడా అధికం. భవిష్యత్తుకు ప్రణాళికలు తీర్చిదిద్దుతారు.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఇరుగు పొరుగు వారితోటి గొడవలు సమసిపోతాయి. సంఘంలో గౌరవ మర్యాదలు ఇనుమడిస్తాయి. వైద్య సంబంధమైన ఖర్చులుంటాయి. కొన్ని అప్పులు తీరుస్తారు. భార్యాభర్తల మధ్య సంబంధాలు చక్కగా వుంటుంది. సంతానమూలకంగా తృప్తి వుంటుంది. నిరుద్యోగులకు ఉద్యోగప్రాప్తి. ఆగిపోయిన చదువును విద్యార్థులు సుఖాంతం చేస్తారు. వస్త్రాభరణాలు, విలువైన వస్తువులు కొంటారు.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

కుటుంబంలో సుఖశాంతులు లోపించవచ్చు. అడ్డంకులొచ్చి ఆగిపోయిన పనులు నిర్వహిస్తారు. ప్రకటనల జోరుతో వ్యాపారులు నూతన ఖాతాదారుల్ని సంపాదించుకొంటారు. భవిష్యత్తుకై మంచి పథకాలు వేస్తారు. ఆధ్యాత్మిక చింతన పెంచుకోవడం మంచిది. ఉద్యోగులకు పదోన్నతికి అవకాశాలున్నాయి. రాజకీయులకు చాలా చక్కని కాలం. వేసిన పథకాలు చక్కగా ఫలిస్తాయి. సమాజంలో పేరు ప్రతిష్టలు లభిస్తాయి.

ఇంటి నిర్మాణానికి కలిసొచ్చే దిక్కులు!

వై.సురేంద్ర నెల్లూరు

* నేను మార్చి 18, 1962 సంవత్సరంలో జన్మించాను. వాస్తురీత్యా నాకు ఏ దిక్కు ఇల్లు 'కలిసి వస్తుంది?

మీ పుట్టిన తేదీ, జన్మ నక్షత్రాన్ని గడిస్తే మీకు 'కుజుడు' అధిష్ఠాన గ్రహం అంచేత 'దక్షిణం' ఇల్లు మీకు కలిసి వస్తుంది. ఈశాన్యం బ్లాకు రెండవస్థానం లాభిస్తుంది.

ఆర్.ఎల్.కుమార్‌రెడ్డి గూడూరు

* సరస్వతీనగర్, నెల్లూరులో ఉత్తరం ప్లాటు కొనాలనుకుంటున్నాను. ప్లాను పంపిస్తున్నాను.

ఈ ప్రాంతంలో మొత్తం ఏరియా వాస్తు అస్తవ్యస్తంగా వున్నప్పటికీ, మీరు మీ గృహాన్ని వాస్తుజ్ఞుల పర్యవేక్షణలో కట్టుకుంటే సరిపోతుంది. మీకు 'తూర్పు' ప్లాటు కలిసి వస్తుంది. దక్షిణం ప్లాటుకు ద్వితీయస్థానం.

వి.పెంచలరెడ్డి గూడూరు

* గూడూరు సొసైటీ కాలనీలో నివసిస్తున్నాను. ఉన్నదంతా పోవడం తప్ప ఫలితం కనిపించడం లేదు.

దేవాలయం దృష్టి మీ యింటిపైన లేదు. మీదంతా అపోహే! ఈశాన్యంలో వున్న ఫలవృక్షం కాపు పూర్తి అయిన తర్వాత తీసివేయవచ్చు. మీరు 'కుబేర యంత్రం' పూజాగదిలో ప్రతిష్ఠించుకోండి. ఫలితం వుంటుంది.

టి.మనోహర్‌రెడ్డి హైదరాబాద్

* నాది 'మఖ' నక్షత్రం, సింహరాశి ఎన్ని ఇళ్లు మారినా నాకు కలిసి రావడం లేదు.

మీకు అధిష్ఠానగ్రహం 'సూర్యుడు' అంచేత ఇంద్రస్థానం 'తూర్పు' ఇళ్లు కలసి వస్తాయి. ఈశాన్య బ్లాకు గృహాలకు ద్వితీయ స్థానం. బాడుగ ఇళ్లయినా యాభైశాతం ప్రభావం మీపై ఉంటుంది.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

బి.సుబ్బలక్ష్మి చెన్నై

* అబ్బాయి క్రితం సంవత్సరం వరకూ బాగా ఉత్సాహంగా చదివేవాడు. ఈ ఏడు వాడి ధోరణి మాకు అర్థం కావడం లేదు. పూర్తిగా వ్యతిరేక ఫలితాలు వస్తున్నాయి.

మీరు పూజా గృహంలో 'సిద్ధ గణపతి' యంత్రాన్నిప్రతిష్ఠించి, అబ్బాయి కుడి ఉంగరం వ్రేలికి ముత్యం (శ్రేష్ఠను) ధరింప జేయండి ఫలితం వుంటుంది.

పి.సూర్యప్రకాశరావు ఒంగోలు

* పూర్వాభాద్ర 4వ పాదం. మీనరాశి నేను ఆఫీసులో ఉత్తరం తిరిగి కూర్చుంటాను. ఎప్పుడూ వేదనలు, బాధలు కలుగుతున్నాయి.

'గురుడు' మీకు అధిష్ఠాన గ్రహం. అందుచేత మీరు తూర్పు ముఖం పెట్టి కూర్చోండి. దక్షిణం గోడకు వీరువా అమర్చుకోండి. ఫలితం వుంటుంది.

పి.శశిధర్‌రెడ్డి సూళ్లూరుపేట

* మాది పురాతనమైన గృహం. తూర్పు, ఉత్తరాలు బాగా స్థలం వదిలారు. అయినా ఆర్థికం, ఆరోగ్యం ఇప్పుడు బాగాలేదు. ఒకప్పుడు బాగా 'వెలిగిన' కుటుంబం మాది.

ప్లానుప్రకారం తూర్పు, ఉత్తరాలు అంత విపరీతంగా స్థలాన్ని వదలడం మంచిది కాదు. తూర్పు 12అడుగులు, ఉత్తరం అంతే స్థలాన్ని వదలి ప్రహరీ నిర్మించండి. తాతగారి శుక్ర మహర్దశ, నాన్నగారి గురుదశ అయి పోగా, వాస్తు ప్రభావాలు మీపై దాడి చేశాయి.

బి.అశోక్‌రావు కర్నూలు

* నైరుతి, వాయువ్యం బ్లాకుల్లో ఏ ప్లాటులో యిల్లు కట్టుకోమంటారు?

మీ శ్రీమతికి చంద్రుడు శత్రు స్థానంలోనూ, మీకు రాహు,కేతులు శత్రు స్థానంలోనూ వున్నారు. అందుచేత మీకు పై రెండు బ్లాకు ప్లాట్లు పనికి రావు.

కవిత

"హైకూలు"

అరిదాన్ని కాపాడుకోవటం
అనాకారితనాన్ని భరించటం
జీవిత కాలపు వేదన

కూర రుచిగా లేదు
పగలు పోట్లాట
రాత్రికి సయ్యాట మహారుచి

ఎండిన బావి
ఎండమావి
ఆశల పచ్చదనం

మునిసిపాలిటి
మనిషి పాలిటి
అనివార్య భేటీ

మనసులో చింత
చింతకు పులుపు
తప్పించలేనివి

జీతం జీవితం
సరిచాలనివి
ఆశనిరాశల నిర్వేదం

ఆకాశంలో వర్ణచిత్రాలు
చిత్రకారులు వెలవెలా
చిత్రమైన విచిత్రం.

-నుమారా, హైదరాబాద్.

అనర్హులకు ఇంటి స్థలాలు!

నెల్లూరు నగరంలో ఇందిరమ్మ డివిజన్లలో ఇంటి స్థలాల కోసం అనర్హుల ఎంపిక జరిగింది. రాజకీయ నాయకుల ప్రమేయం, అధికారుల ఉదాసీనత వైఖరి కారణంగా అర్హుల స్థానంలో అనర్హులు చేరిపోయారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకుండా పోవడంతో పాటు చెడ్డ పేరుకూడా తెచ్చి పెట్టారు అధికారులు. తొలివిడతగా నగరంలోని 16 డివిజన్లను ఇందిరమ్మ ఆదర్శ డివిజన్లుగా ఎంపిక చేసి ఈ డివిజన్ పరిధిలోని కాలనీల్లో 6,426 మందికి ఇళ్లస్థలాలు కేటాయించాలని అధికారులు నిర్ణయించారు.

ఇందిరమ్మ పథకం కింద ఇంటి నివేశన స్థలాలు కేటాయించేందుకు నగరంలో ఐదు బృందాలు సర్వే నిర్వహించి లబ్దిదారుల జాబితాను తయారు చేశాయి. అధికారులు సర్వే జరిపి రూపొందించిన జాబితాలో అనర్హులు కూడా స్థానం సంపాదించారు. స్వంత ఇల్లు వున్నవారు, ఉద్యోగస్తులు, బయట ప్రాంతాలకు చెందిన వారు ఇళ్ల స్థలాలు పొందారు. స్థానికంగా అద్దె ఇళ్లలో నివాసం వుంటూ కూలీ పనులు చేసే వారు, తెల్లరంగు రేషన్ కార్డు కలిగిన వారిని ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎంపిక చేయాలన్నది ప్రభుత్వ నిబంధన.

అయితే అందుకు భిన్నంగా సర్వే జరిపిన అధికారులు అనర్హులను కూడా ఎంపిక చేయడం వివాదాస్పదంగా మారింది. స్థానికంగా నివాసం లేని వారు, ఉద్యోగస్తులు, స్వంత ఇల్లు కలిగిన వారు గులాబి రంగు రేషన్ కార్డు పొందివున్న వారు సైతం లబ్దిదారుల జాబితాలో వున్నారు. వారిని ఎంపిక చేయడంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికార పార్టీకి చెందిన నాయకుల ప్రమేయం వుంది.



రాజకీయవత్తిళ్లకు తలవంచిన నెల్లూరు ఎమ్మార్వో కార్యాలయం.

31వ డివిజన్ పరిధిలోని లేక్‌వ్యూ కాలనీలో జరిగిన ఎంపికలో నలుగురు స్వంత ఇళ్లు వున్నవారు, అయిదుగురు బయట ప్రాంతాలలో నివశిస్తున్నవారు, ఇద్దరు ఉద్యోగస్తులు కొత్తూరు సమీపంలో ఇళ్లస్థలాలను పొందిన వారిలో వున్నారు.

దేవరాల సుశీలమ్మ ఐడి నెం.310212, రేషన్‌కార్డు నెం.ఎపి /19/130/717340, దుర్గంపూడి నాగమ్మ ఐడి నెం.310077, రేషన్‌కార్డు నెం.డబ్ల్యు ఎపి.0982079, డి/0120, పసుపులేటి రాజేశ్వరి ఐడి.నెం.310015, పసుపులేటి సుజాత ఐడి నెం. 310120, రేషన్‌కార్డు నెం.డబ్ల్యుఎపి.09820790047 7 వీరందరికి స్వంత ఇళ్లు ఉన్నాయి.

బయట ప్రాంతాలకు చెందిన కాకర్ల జ్యోతి ఐడి నెం. 310208, మద్దా అలేఖ్య ఐడి నెం. 310204, మద్దా రమణమ్మ ఐడి నెం. 310183, రేషన్ కార్డు నెం. వైఎపి 0915006, వీరిలో కాకర్ల జ్యోతి 31వ డివిజన్ కార్పొరేటర్ షాలిని చెల్లెలు కాగా, అలేఖ్య తోడి కోడలు. రమణమ్మ కూడా సమీప బంధువు. మిగిలిన వారు దేవరాయల నారాయణమ్మ, కసిరెడ్డి సుప్రజలు కార్పొరేటర్‌కు తెలిసినవారు. ప్రస్తుతం వారందరూ కూడా వివిధ ప్రాంతాలలో నివాసం వుంటున్నవారే.

ఉద్యోగస్తులలో కారు భ్రమరాంబ ఐడి నెం.310074. రేషన్‌కార్డు నెం. డబ్ల్యుఎపి.09207900132. ఈమె భర్త శ్రీనివాసులు వేరే ప్రాంతంలో టీచర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇటువంటి అనర్హులు అన్ని డివిజన్‌లలో వున్నారు. అధికార పార్టీకి చెందిన నాయకులు సూచించిన వారి పేర్లను అధికారులు నమోదు చేసుకున్నారు. వారు చెప్పిన పేర్లు నమోదు చేయకుంటే ఇబ్బందులకు గురికావల్సి వస్తుందన్న కారణంతో అధికారులు వాయకులకు ఎదురు చెప్పలేక పోయారు.


అనర్హులను ఎంపిక చేసి లబ్దిదారుల జాబితాలో చేర్చేందుకు ఒక్కొక్కరి వద్ద నుంచి రెండువేల నుంచి ఐదువేల రూపాయల వరకు కార్పొరేటర్లు, వారి అనుచరులు వసూలు చేసుకున్నారనేది లోగుట్టు. ప్రచారం సాగుతుంది. తొలి విడతలోనే నగరంలో ఇన్ని అవినీతి, అక్రమాలు జరిగితే రెండవ విడతలో

కొరవ 14వ పేజీలో

సినిమా సమీక్ష
అల్లూరు రహీం

పసలేని తులసి!

పేరుగొప్ప సినిమా దిబ్బలా వుంది తులసి. ఈ మధ్య వరకు తన వయసుకు తగ్గట్టు కథలను ఎంచుకొంటుండిన హీరో వెంకటేష్, కలగూర గంప కథతో తన స్వంత బ్యానర్ సురేష్ ప్రొడక్షన్స్‌పై తులసి చిత్రాన్ని భద్ర ఫేం దర్శకుడు బోయపాటి శ్రీను నేతృత్వంలో తీయించాడు. తులసి చిత్రం ప్రథమార్ధమంతా సూపర్‌హిట్ హిందీ చిత్రం 'దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే'ను పోలి వుంటుంది. తర్వాత నడిచే ఫ్యామిలీ సెంటిమెంట్, ఫ్యాక్షన్ ట్రాక్ నేపథ్యంలో వలు చిత్రాలొచ్చాయి. కొత్తదనం లేకపోవడం వల్ల తులసి చిత్రంలో నయనతార పాటల్లో చేసిన దేహప్రదర్శన కూడా లెక్కలో లేకుండా పోయింది. ఈ చిత్రానికి మాటలు వ్రాసిన పరుచూరి బ్రదర్స్ కలం బాతులు వర్షించింది. వద్దు... వద్దు అంటేనే మగవాళ్లు గుద్దుతారు. షేపులన్నీ ఒకేరకంగా వున్నా గీతల్లో తేడా; ఆడవాళ్లను చూడడం నేత్రానందం, నువ్వుతొక్కు.. నేనెక్కుతా.... ఈ కోవలోనివే. హీరోయిజాన్ని కాస్తగా అతిగా చూపించవచ్చు. కాని మూడు బుల్లెట్లు తగిలి, కత్తితో కడుపులో పొడిస్తే పీపు నుంచి బయటకు వచ్చినా, హీరో ఎలా ఫైట్స్ చేయగలడు బోయపాటి? ఐఎఎస్ అధికారియైన జిల్లా కలెక్టర్ తన ముందు రక్తం ఏరులై పారినా జడ్పీ ఛైర్మన్ పదవి ఉత్తర్వులను హీరో తండ్రికి కందువాతో కలిపి ఇవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థ పతనాన్ని ప్రోత్సహించినట్లు కాదా? దేవిశ్రీ ప్రసాద్ సంగీతం కూర్చిన చిత్రాల్లో విన్న బాణీలే మళ్లీ వినాల్సి వస్తుంది. తులసి చిత్రంలో మియ్యా... మియ్యా పాట శంకర్‌దాదా ఎంబిబిఎస్ తరహాలో వుంటుంది. వెన్నెలంత వేడిగా, తుళ్లి తుళ్లి తులసి పాటలో నయనతార నైసుగా దేహప్రదర్శన చేసింది. శ్రియ బదులుగా ఏ ముమైత్‌ఖాన్‌ను పెట్టి వుండినా "నేను చికుబుకు బండినిరో" ఐటమ్ సాంగ్ బాగుండేది. రామ్‌లక్ష్మణ్, కణల్ కన్నన్ సమకూర్చిన ఫైట్స్ కాస్త అతిగావున్నాయి. రాజుసుందరం, బృందా నృత్య రీతుల్లో కొత్తదనం లేదు. న్యూజిల్యాండ్ అందాలను బాలమురుగన్ కెమెరా చక్కగా చూపింది. చిత్రంలోని విలన్ల పాత్రల్లో స్పష్టత లేదు. వాస్తవం చెప్పుకోవాలంటే 'తులసి'ని కొత్త సీసాలో పాత సారాలా తీశాడు దర్శకుడు బోయపాటి శ్రీను.



'తులసి' చిత్రంలో వెంకటేష్, నయనతార.

చిత్ర కథలోనికి వెళ్తే ఇంజనీర్ అయిన తులసి (వెంకటేష్)కు, వసుంధర (నయనతార) విదేశాలకు వెళ్తూ విమానాశ్రయంలో పరిచయమవుతుంది. విమానంలో, ఆ తర్వాత వాళ్లు హాజరవ్వాల్సిన కార్యక్రమాల్లో జరిగే కెమిస్ట్రీతో ఇద్దరి మధ్య ప్రేమ పుట్టి పెళ్లి చేసుకొంటారు. గర్భవతి అయిన వసుంధరను తన స్వంత ప్రాంతం రాయలసీమకు తీసుకెళ్లగా తెలుస్తుంది అతనో ఫ్యాక్షనిస్ట్ రాజకీయ కుటుంబీకుడని. జడ్పీ ఛైర్మన్ అయిన దశరథరామయ్య (విజయకుమార్)కు, ప్రత్యర్థి మంత్రి (జయప్రకాష్‌రెడ్డి) వర్గీయులు జడ్పీ ఛేర్మన్ ఎన్నిక సందర్భంగా చేసిన అవమానాన్ని తట్టుకోలేని తులసి ఆ వర్గాన్ని పెద్ద కత్తి చేతబట్టి కుత్తుకలను సారకాయల మాదిరి కోస్తాడు. ఫ్యాక్షన్ సంస్కృతిని ఇష్టపడని వసుంధర, తులసి నుంచి దూరమయ్యి బెంగుళూరులోని క్లీన్ అండ్ గ్రీన్ అపార్ట్‌మెంట్‌లో ఆమె ఐదేళ్ల కుమారుడు హర్ష (అతులిత్)తో కలసి వుంటుంది. హర్షకు జ్వరం రాగా డాక్టర్ సురేఖ (రమ్యకృష్ణ) జరిపిన వైద్య పరీక్షల్లో అతడు మెదడు సంబంధ వ్యాధితో బాధపడుతున్నట్లు రూడీ అవుతుంది. దీంతో డాక్టర్ సలహాపై వసుంధరకు దగ్గరవ్వాలని తులసి ఆమె వుంటున్న అపార్ట్‌మెంట్‌లో చేరుతాడు. మంత్రి జయప్రకాష్‌రెడ్డి కోరిక తీర్చే పనిలో భాగంగా తులసి చేతిలో తన కుమారుల ప్రాణాలు పోగొట్టుకొన్న గ్యాంగ్‌స్టర్ (అశిష్ విద్యార్థి) కక్ష తీర్చుకోను హర్షను ఆపరేషన్ టేబుల్‌పై నుంచి కిడ్నాప్ చేస్తాడు. తులసి విశ్వరూప ప్రదర్శన చేసి అందరినీ కసి తీరా నరికేసి తన బిడ్డను బతికించుకోవడంతో చిత్ర కథ ముగుస్తుంది.

ఈ చిత్రంలో చెప్పుకోదగ్గ అంశం బాలనటుడు అతులిత్ ముద్దు లొలికే నటన. అయితే తులసి ఎవరో తెలియక తన తల్లిని అతను వీట్ కొడుతున్నాడని

కొరవ 14వ పేజీలో



మళయాళానికి పార్వతి మెల్టన్

వెన్నెల చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన హీరోయిన్ పార్వతీ మెల్టన్‌కు ఇప్పటివరకూ చెప్పుకోదగ్గ హిట్లు లేవు. మధుమాసం, అల్లరే అల్లరి చిత్రాలు ఆమెను బాగా నిరాశ పరిచాయి. దీంతో ఆమె తమిళ చిత్రాల్లో కూడా నటించింది. కానీ అక్కడా కాలం కలిసిరాలేదు. అయితే ఇటీవల ఆమె నటించిన మళయాళ చిత్రం 'హలో'తో ఆమెకు అక్కడ మంచి గుర్తింపు వచ్చింది. అవకాశాలు వస్తున్నాయి. దీంతో కేరళకు తన మకాం మార్చింది. తెలుగులో పార్వతిమెల్టన్ నటించిన 'గౌతమబుద్ధ' చిత్రం విడుదల కావాల్సివుంది. ఈ చిత్రంలో ఆమె ఆమ్రపాలి పాత్రను పోషించింది.

ఛాన్స్ కొట్టిన ఇలియానా



హీరోయిన్ ఇలియానా మంచి అందగత్తె. తెలుగులో ఆమె నటించిన చిత్రాలన్నీ బాగా ఆడాయి. ఇలియానాకు ఎప్పటినుంచో హిందీ చిత్రాల్లో నటించాలని కోరిక వుంది. ఇన్నాళ్లకు షైనీ అహూజా అనే హిందీ చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఇక టాలీవుడ్‌కు గుడ్‌బై చెప్పినట్లేనా అంటే తెలుగులో మూడు భారీ చిత్రాల్లో నటించవల్సివుంది. అక్కడ బిజీ అయినా తెలుగు ప్రేక్షకుల్ని అలరించడం మాత్రం మర్చి పోనంటోంది.

హాలీవుడ్‌కు నగ్మా

ఒకప్పుడు తెలుగు, తమిళ ప్రేక్షకుల కలలరాణి, నగుమోము నగ్మాను ఈ రెండు పరిశ్రమలు తిరస్కరించాయి. ఎక్కడా అవకాశాలు లేకపోవడంతో చిన్న సినిమాలు తీసే భోజ్‌పురి భాషా చిత్రాల్లో నటించి అక్కడ బిజీ అయ్యింది. అక్కడి సూపర్‌స్టార్‌తో ప్రేమలోపడింది. హాలీ




వుడ్ చిత్రంలో నటించాలన్నది నగ్మా జీవితకాల కోరిక. ఆమె కోరిక ఇప్పుడు నెరవేరబోతూంది. క్రిస్టియన్ మిషనరీ జీవితం ఆధారంగా రూపుదిద్దుకుంటోన్న ఎ మైటీ హార్ట్ అనే హాలీవుడ్ సినిమాలో నగ్మా నటిస్తోంది.

మమతా, దేవిశ్రీల తిరుగుడు

రచయిత సత్యమూర్తి కుమారుడు దేవిశ్రీప్రసాద్ తెలుగులో మంచి సంగీత దర్శకునిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ మధ్య వరకూ హీరోయిన్ ఛార్మితో కలసి తిరుగుతుండిన దేవిని, తండ్రి మందలించడంతో ప్రేయసిని మార్చాడు. రాఖీ, శంకర్‌దాదా జిందాబాద్ చిత్రాల్లో దేవిశ్రీప్రసాద్, గాయ



నిగా పరిచయం చేసిన హీరోయిన్ మమతా మోహన్‌దాస్‌తో కొత్తగా కలసి తిరుగుతున్నాడు. ఇటీవల ఒక నిర్మాత మమతామోహన్‌దాస్‌తో పాటు తన చిత్రంలో ఛార్మిని కూడా హీరోయిన్‌గా ఎంపిక చేశారట. అయితే ఛార్మి, మమతాతో కలిసి నటించేందుకు సమ్మతించలేదు. కారణం దేవిశ్రీప్రసాద్‌తో ప్రేమ వికటించడమేనంటున్నారు.



మనసుచెడ్డ మీరాజాస్మిన్

చిన్న వయసులోనే జాతీయ స్థాయి ఉత్తమనటి అవార్డు పొందింది హీరోయిన్ మీరాజాస్మిన్. పలు తెలుగు చిత్రాల్లో ఆమె నటించింది. ఆమె నటించిన యమగోల చిత్రం ప్రస్తుతం ఆంధ్రదేశమంతా ఆడుతుంది. ఈ మధ్య ఏమైందో ఏమో గాని మీరా ప్రవర్తనలో మార్పు కనిపిస్తోంది. 'కోల్‌కతా న్యూస్' అనే మళయాళ చిత్రంలో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి బ్లెస్సీ దర్శకుడు. మీరా కోల్‌కతా షూటింగ్‌కు రెండు వారాలు ఆలస్యంగా వెళ్లిందట. అంతే కాకుండా ప్రతి షాట్‌కు ఎక్కువ టేక్స్ తీసుకొనేదట. దీంతో హీరో దిలీప్‌కు, దర్శకుడికి ఆమె పట్ల విసుగు పుట్టిందట. దీనికి తోడు మీరా ఒకరోజు షూటింగ్ జరుగుతుండగా మూడ్ బాగో లేదని చెప్పి వెళ్లిపోయి మళ్లీ ఆ మరుసటి రోజు షూటింగ్‌కు హాజరైందట. ప్రేమ, కుటుంబ సభ్యులతో సయోధ్య లేకపోవడం వంటి అంశాలతో ఆమె సరిగ్గా షూటింగ్‌లకు హాజరు కావడం లేదంటున్నారు. దీనివల్లే ఆమెకు చిత్రాలు తగ్గిపోతున్నాయి.

ముద్దిష్టం లేదు



తెలుగు చిత్రం అతిథి ద్వారా ప్రేక్షకులకు పరిచయమవుతున్న అమృతారావు ఇంతకు ముందు బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయమైన భామే. చాలా మంది కొత్త హీరోయిన్లు చేయని ధైర్యాన్ని ఆమె చేసింది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో యువరాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న సినిమాలో నటించేందుకు ఆమె తిరస్కరించింది. దీనికి కారణం ఈ సినిమాలో ముద్దుసీన్లు చేయాల్సి రావడమే. ఈ సినిమాలో హీరో రిషికపూర్ కుమారుడు రణబీర్‌కపూర్. పక్కింటమ్మాయి తరహా ఇమేజ్‌నే ఇష్టపడుతున్న అమృత ఇంతదాకా చేసిన చిత్రాలు లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్, మైహూనా, వాహ్... లైఫ్ హోతా హ్యాపీ, వివాహ్‌లో చక్కని పాత్రలు చేసింది. యశ్‌రాజ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో అవకాశం వచ్చినప్పుడు ఆమె చాలా సంతోషపడింది. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్‌తో రెండుసార్లు సమావేశమయ్యింది, అప్పుడే రణబీర్‌తో తనకు ముద్దు సీను వున్న సంగతి తెలిసింది. తెరమీద అటు వంటి సన్నివేశాలలో నటించకూడదనే నియమం పెట్టుకున్న ఆమె ఆ సీను లేకుండా చూడమని సిద్ధార్థ్‌ను కోరింది. కానీ కథకు అది తప్పని సరని అతను తెలిపాడట. ఇక ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం మినహా అమృతకు మరో దారి కనపడలేదు.

పెళ్లికింకా టైముంది!



ప్రియుడు జాన్ అబ్రహాంతో ఎక్కువ సమయం గడపలేక పోతున్నందుకు బెంగాలీ భామ బిపాసబసు తెగ బాధ పడిపోతూంది. ఇద్దరూ ముంబైలో ఉన్నప్పుడైతే షూటింగ్ తర్వాత రోజూ కలుసుకునే వాళ్లట. అదే వేర్వేరు అవుట్‌డోర్ లొకేషన్లలో పనిచేసేప్పుడు కలుసుకోవడం కుదరడం లేదు. దీంతో వీరిద్దరి అనుబంధం చెడిపోయిందనే వుకార్లు మొదలయ్యాయి. ఈ విషయమై బిపాస, జాన్ అబ్రహాం అభిమానులు బాధపడుతూ, కోపం వ్యక్తంచేస్తూ బిపాస వెబ్‌సైట్‌కు ఉత్తరాలు పంపించారట. దీనిపై బిపాస స్పందిస్తూ మా సంతోషాన్ని తమ సంతోషంగా అభిమానులు భావిస్తుండడం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తుంది. మేం మరింత సన్నిహితమయ్యామని హామీ ఇస్తూ వాళ్లకు సమాధానం పంపించానంది. మధోషి చిత్రం తర్వాత చాలా కాలానికి వివేక్ అగ్నిహోత్రి సినిమా గోల్‌లో జాన్, బిపాసాలు కలసి కనిపించబోతున్నారు. పెళ్లి గూర్చి తామిద్దరం చర్చించుకొన్నట్లు చెప్పింది. అయితే చేసుకోవడానికి ఇంకా కొంచెం టైముందని చెప్పుకొచ్చింది.

గోపికను అభినందించిన ఆసిన్



సహజంగా హీరోయిన్లకు ఇగో ప్రాబ్లం. ఒకరంటే మరొకరికి పడదు. ఎవిఎం సంస్థ తీస్తున్న 'వెళ్లితిరై' చిత్రంలో గోపిక హీరోయిన్. ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో జరుగుతుండగా గోపిక కార్‌వాన్‌లో రెస్ట్ తీసుకుంటుండగా వున్నట్టుండి తలుపు చప్పుడైందట. చిరాకుగా తలుపుతీసిన గోపిక తన ముందు ఆసిన్ వుండడంతో ఆశ్చర్యపోయిందట. ఒక్కసారిగా ఆమెను కావలించుకొని ఆసిన్ పాత విషయాలన్నీ మాట్లాడి 'వెళ్లితిరై' చిత్రంలో అవకాశం రావడం అదృష్టమని ప్రశంసించిందట. మళయాళంలో వెళ్లితిరై హిట్టయిన సినిమా అట. మళయాళ హీరోయిన్లలో సభ్యతచూసి యూనిట్ సభ్యులు ఆశ్చర్యపోయారు.



సింహపురిలో...

శరన్నవరాత్రుల ధగధగలు!

అమ్మల గన్న అమ్మ... ముగురమ్మల మూలపుటమ్మ అని ఆ జగన్మాతను స్తుతిస్తుంటారు. ఆ అమ్మ మరెవరోకాదు సకల లోకాలను కన్నతల్లిలా కాపాడే జగజ్జనని. పరాశక్తి, ఆదిపరాశక్తి. మహిషాసురుని సంహరించి లోకకళ్యాణం చేసిన జగన్మాత మహాశక్తి, సింహాసనాధివతి దుర్గ. రాక్షసత్వాన్ని సంహరించి లోకంలో దైవత్వాన్ని ప్రతిష్ఠించిన ఆ జగన్మాతను ఎంతో భక్తి శ్రద్ధలతో ఆరాధించే పర్వదినాలే ఈ శరన్నవరాత్రులు. భక్తులపాలిట కొంగుబంగారంగా, కోరిన వరాలిచ్చికాచే కరుణామూర్తిగా అమ్మవారు ప్రసిద్ధి. అమ్మ వారిని దుర్గాదేవి, కాళీమాత, చాముండేశ్వరి, పరమేశ్వరి, భువనేశ్వరి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు భక్తులు. సర్వపాపాలను హరించి సకల జనులకు సుఖశాంతులను అందించే తల్లి ఆ జగన్మాత. కంచి కామాక్షి, మధుర మీనాక్షి, కాశీ విశాలాక్షి, జొన్నవాడ కామాక్షమ్మ, నెల్లూరు రాజ రాజేశ్వరీదేవి, కన్యకా పరమేశ్వరి, ఇరుకళల పరమేశ్వరి, భువనేశ్వరి, సూళ్లూరుపేట చెంగాళమ్మ.. అన్ని నామాలు అమ్మ వారివే. భక్తి శ్రద్ధలతో, శరణాగత తత్వంతో నీవే దిక్కని శరణువేడే భక్తుల కష్టాలు కడతేర్చి, ఆపదలు తొలగించి సర్వ శుభాలు అందించే దేవత. ఈ నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజులు తొమ్మిది పర్వదినాలుగా భావించి దేవీ ఆలయాల్లో పూజలు చేస్తారు.

జిల్లాలోని అన్ని దేవాలయాల్లో ఈనెల 12న కలశ స్థాపనతో మొదలైన దసరా ఉత్సవాల్లో 21వ తేదీ విజయ దశమి వరకు ఎన్నో విశిష్ట పూజలు జరుగుతాయి. నిత్య నవావరణ పూజలు, చండీ హోమాలు, శ్రీలలితా సహస్ర నామ పారాయణాలు జరుగుతున్నాయి. ఆలయాలు నూతన శోభను సంతరించుకొని విద్యుత్ దీపాల ధగధగలతో, పుష్పాలంకరణతో శోభాయమానంగా తయారయ్యాయి.



నెల్లూరు రాజరాజేశ్వరమ్మ దేవస్థానంలో దసరా సండడి.

జగన్మాత రాజరాజేశ్వరి దేవి

నెలూరు దర్గా మిట్టలోని రాజరాజేశ్వరి దేవి ఆలయం నవరాత్రుల సందర్భంగా భక్తులతో కిటకిటలాడుతుంది. తొలిరోజైన 12వ తేదీ రాజరాజేశ్వరమ్మకు చండీ అలంకారంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 13న భవానీ అలంకారంతోనూ, 14న గాయత్రిగా, 15వ తేదీ అన్నపూర్ణగా, దేవి భక్తులకు దర్శనమిచ్చింది. 16వ తేదీ గజలక్ష్మీ అలంకరణ, 17న సరస్వతి, 18న కాళిక, 19వ తేదీ దుర్గ, 20న మహిషాసురమర్ధినిగా వివిధ రూపాలలో అమ్మవారిని భక్తులు సేవించుకుంటున్నారు.

జగదీశ్వరి కన్యక పరమేశ్వరి

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్యవైశ్యుల కులదేవత శ్రీకన్యక పరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అలంకారాలు, జరుగుతున్నాయి. 12న కలశ స్థాపనతో ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో 13న అన్నపూర్ణ, 14న బాలత్రిపుర సుందరి, 15న ధనలక్ష్మి, 16న గాయత్రి, 17వ తేదీ రాజరాజేశ్వరి, 18న సరస్వతి, 19న మహిషాసురమర్ధిని అలంకారాల్లో దేవి దర్శనమివ్వనుంది.

ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత

నెల్లూరు మూలాపేటలో ప్రసిద్ధ పుణ్య

కొరవ 14వ పేజీలో



నెల్లూరు కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దేవికి సర్వ ప్రత్యేక అలంకరణ.

పూర్తిగా పళ్లులేని వారికి సైతం ఫిక్స్‌డ్ పళ్లు

పూర్తిగా, పాక్షికంగా పళ్లులేనివారికి, కదులుతున్న పళ్లతో బాధపడుతున్న వారికి ఫిక్స్‌డ్ పళ్ల అమర్పే అత్యాధునిక డెంటల్ ఇంప్లాంటేషన్‌ను ఇప్పుడు నెల్లూరులోనే అనుభవజ్ఞులైన ప్రఖ్యాత దంత వైద్య నిపుణులు, అమెరికన్ అకాడమీ ఆఫ్ ఇంప్లాంట్ డెంటిస్ట్రీ సభ్యులు డాక్టర్ నారాయణరెడ్డి అందుబాటులోనికి తెచ్చారు.



అమెరికా తదితర విదేశాల్లో నిర్వహించిన శస్త్రచికిత్సలు నెల్లూరులో డా॥ నారాయణరెడ్డి పర్యవేక్షణలో అతి తక్కువ ఖర్చుతో అందుబాటులోనే సౌకర్యం కల్పిస్తున్నారు.



ఇంప్లాంటేషన్‌లోని ప్రత్యేకతలు

- ప్రక్క పళ్లు అరగదీయవలసిన అవసరం లేదు.
- హాస్పిటల్‌లో చేరవలసిన అవసరం లేదు.
- పళ్లు జిగించునపుడు నొప్పి వుండదు.
- పళ్లు తీసినవెంటనే అదే రోజు పళ్లు జిగించేయవచ్చు.
- పూర్తిగా సహజ సిద్ధమైన పళ్ల బలే పని చేస్తాయి.

హాస్పిటల్ ప్రత్యేకతలు

- సిరామిక్ లేబొరేటరి గల ఏకైక దంత వైద్యశాల.
- ఎత్తుపళ్లు, వంకరపళ్లు సరిచేసే చికిత్స.
- రూటోకెనాల్ చికిత్స.
- కదులుతున్న పళ్లను శస్త్ర చికిత్స ద్వారా కదలకుండా చేయడం.
- SHAR, GOVT. OF INDIAచే గుర్తించబడిన దంత వైద్యశాల.

సంప్రదించండి :-

డా॥ డి.నారాయణరెడ్డి, MDS.,

ప్రోస్థో డాంటిస్ట్ & ఇంప్లాంట్ స్పెషలిస్ట్

DNR అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్

వెంకటరమణహోటల్ ప్రక్కవీధి, మాలసా ప్లాజా, పాగతోట, నెల్లూరు. ఫోన్: 2301346

నూతన ప్రారంభోత్సవ ఆహ్వానం

RSDC

రాజశేఖర్ డయాబిటిస్ సెంటర్

శిలీష స్కాన్ & ఎక్స్‌రే సెంటర్

16-2-175, కస్తూరిదేవినగర్, మారుతి సర్వీస్ స్టేషన్ ప్రక్కన, పాగతోట, నెల్లూరు. ఫోన్: 0861 - 2347576

తేది: 21.10.2007 ఆదివారం ఉ॥ గం॥ 11.25 ని॥లకు

హాస్పిటల్ ప్రారంభకులు

డాక్టర్ జెట్టి శేషారెడ్డి గారు

సూపరింటెండెంట్

రామచంద్రారెడ్డి హాస్పిటల్, నెల్లూరు

మా నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవానికి అందరికీ ఇదే మా హృదయ పూర్వక ఆహ్వానం.



డాక్టర్ బి.రాజశేఖర్‌రెడ్డి,

M.B.B.S., MDRF., C.Diab (Australia)

షుగర్ వ్యాధి నిపుణులు



డాక్టర్ కె.శిలీష,

M.B.B.S., DMRD.

రేడియాలజిస్ట్

ఆదిత్య ఆయుర్వేద & యోగ వైద్యశాల

23-2-223, కేశవులు నగర్, 1వ లైను, వేదాయపాళెం, నెల్లూరు. ఫోన్: 0861 - 2303087

కేరళీయ పంచకర్మ సెంటర్

మా ప్రత్యేక చికిత్సలు

మోకాళ్ళ నొప్పులు • నడుము నొప్పులు • స్పాండిలైటిస్ • సయాటిక • సొరియాసిస్ • మైగ్రేన్ • ప్రెస్టసైటిస్ • పక్షవాతం • ఒబేసిటీ • మానసిక వ్యాధులు • స్త్రీ సంబంధ వ్యాధులు

డా॥G.రవికుమార్ B.A.M.S., Dip. Yoga 94402 22530

డా॥A.జగదీశ్వరి B.A.M.S., Dip. Yoga 94904 83184

జగన్మాత రాజరాజేశ్వరి దేవి

నెలూరు దర్గా మిట్టలోని రాజరాజేశ్వరి దేవి ఆలయం నవరాత్రుల సందర్భంగా భక్తులతో కిటకిటలాడుతుంది.

ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత

నెల్లూరు మూలాపేటలో ప్రసిద్ధ పుణ్య

కొరవ 14వ పేజీలో

Good Morning Nellore

DASARA WISHES TO OUR VALUED CUSTOMERS

Hot N Spicy

Visit for PIZZAs BURGERs HOT DOGs PASTRYs CHATs

"Thrust that never shakes
Quality that never Fails"

Address: 16-2-447, Srinivasa Agraharam, Opp: PTG Petrol Bunk, Mini Bye-pass Road, Nellore Ph: 3200916

నెల్లూరు పెద్దాస్పత్రి

5వ పేజీ కొరవ

గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రవిచంద్ర ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సమయంలో పారిశుధ్యం, నాసిరకం పదార్థాలతో భోజనం సరఫరా, వైద్యసేవలు అందించడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేయడంతో పాటు, ఆసుపత్రి డాక్టర్లను హెచ్చరించారు. కాని దున్నపోతుపైన వాన కురిసిన చందంగా డాక్టర్లు, భోజనం సరఫరా చేసే కాంట్రాక్టర్‌లో కాసింత మార్పు కూడా రాలేదు. ఆసుపత్రి నిర్వహణ, పారిశుధ్యం, భోజనం సరఫరాలో ఎటువంటి పొరపాట్లు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని బహిరంగంగా ప్రకటించిన నాయకులు, అధికారులు తర్వాత ఆసుపత్రి గురించి మరిచిపోయినట్లున్నారు.

అదేవిధంగా పోస్టుమార్టం నిర్వహించే విషయంలో కూడా చాలా ఆలస్యం జరుగుతుంది. పోస్టుమార్టం ఏ డాక్టరు చేయాలన్న విషయమై ఆర్‌ఎంఒ నిర్ణయం తీసుకుంటాడు. వరుసక్రమంలో ఏ డాక్టరుకు డ్యూటీవేస్తే ఆ డాక్టరు పోస్టుమార్టం చేయాల్సి వుంటుంది. ఇక్కడి డాక్టర్ల మధ్య సమన్వయం లేకపోవడం కారణంగా ఎవరు సెలవులో ఉన్నారో, ఎవరు డ్యూటీలో ఉన్నారో తెలియకుండా పోతుంది. పోస్టుమార్టం కోసం నియమించిన డాక్టర్ ఒక్కోసారి అందుబాటులో లేకుండా పోతున్నారు. దీంతో మృతుని బంధువులతో పాటు పోలీసులు కూడా గంటలు తరబడి నిరీక్షించాల్సి వుంటుంది. సెలవు దినాలలో అయితే పరిస్థితి మరీ దారుణంగా వుంటుంది. సెలవు దినాల్లో డ్యూటీ డాక్టర్ తప్ప ఇతర డాక్టర్లు ఎవరు కూడా విధులకు రారు. ఈ సమయంలో ఎవరికైనా పోస్టుమార్టం చేయాల్సివస్తే అంతే సంగతులు.

గతవారంలో రవాణాశాఖ కార్యాలయ ఉద్యోగి ఒకరు హత్యకు గురయ్యారు. ఆరోజు ఆదివారం కావడం వల్ల డాక్టర్లు అందుబాటులో లేరు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించాల్సిన ఆర్‌ఎంఒ డాక్టర్ ముఖర్జీ స్వంత పనినిమిత్తం చెన్నైకు వెళ్లారు. ఈ మృతుని బంధువులకు తెలియక సాయంత్రం వరకు ఎదురుచూశారు, డ్యూటీలో ఉన్న మహిళా డాక్టర్‌ను పోస్టుమార్టం గురించి ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పకపోగా బాధితుల పట్ల దురుసుగా ప్రవర్తించింది. దీన్ని నిరసిస్తూ మృతుని బంధువులు క్యాజువాలిటి ఎదుట ధర్నా చేయడానికి పూనుకున్నారు.

బాధ్యతారహితంగా వ్యవహరించడంతో పాటు దురుసుగా ప్రవర్తించినందున డాక్టర్, బాధితుల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటు చేసుకున్నాయి. ఈ సంఘటన కేవలం ఉదాహరణ మాత్రమే. ఇటువంటివి తరుచూ జరుగుతూనే వుంటాయి. షిఫ్ట్ పద్ధతిలో వార్డులలో నర్సులు, హెల్పర్లు విధులు నిర్వహించాలి. ప్రతిరోజు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి రాత్రి 8గంటల వరకు, రాత్రి 8గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8గంటల వరకు విధులు నిర్వహించే పద్ధతి కొనసాగుతుంది. వార్డులలో పనిచేసే నర్సులు, హెల్పర్ల పనితీరును పర్యవేక్షించేందుకు మరొక నర్సింగ్ సూపరింటెండ్‌ను నియమించారు.

నర్సింగ్ సూపరింటెండ్ ఉదాసీనత వైఖరి కారణంగా నర్సులు వారికి కేటాయించిన వార్డులలో విధులు నిర్వహించకుండా వేరే వార్డుకు వెళ్లి ముచ్చట్లాడుకుంటుంటారు. ఈ సమయంలో రోగులకు ఏదైనా ఇంజక్షన్ వేయాల్సి రావడం, సెలైన్ ఏర్పాటు చేయడం అవసరమైతే బంధువుల రోదన అరణ్య రోదనే అవుతుంది.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పెద్దాస్పత్రి ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం వుంది.

క్రిష్ణాపట్నం పోర్టు

15వ పేజీ కొరవ

ర్దన్‌రెడ్డి ద్వయం వేలు పెడుతున్నది. ఇందుకోసం రైల్వేశాఖ ఏర్పాటు చేసిన స్పెషల్ పర్పస్ వెహికల్ కంపెనీలో తమకు వాటా కావాలని జనార్దన్‌రెడ్డి దరఖాస్తు చేసుకొన్నారు. దానితోపాటుగా వెంకటాచలం నుంచి క్రిష్ణాపట్నం వరకు నిర్మితమౌతున్న నాలుగు లైన్ల రోడ్డును కూడా పూర్తిగా తమకే ఇవ్వాలని, తామే టోల్‌గేట్ నిర్వహిస్తామని కూడా వీరు ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుబోతున్నారట. జగన్ దరఖాస్తు పెడితే, కాదు కూడదు అనే ధైర్యం ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఏ అధికారికైనా ఉందా? అందువల్ల రోడ్డు, రైల్వేలైన్‌లు రెండు వారి పరం కావడం ఖాయం.

వీటికి అదనంగా క్రిష్ణాపట్నం పరిసరాలలో 12వేల ఎకరాలతో ఒక ఎస్‌ఇజడ్ నిర్మాణానికి భూసేకరణ జరపమని ముఖ్యమంత్రి అదేశాలు జారీ చేసినట్లు తెలుస్తున్నది. ఆ ఎస్‌ఇజడ్ సైతం జగన్ మిత్ర బృందం పెత్తనంలో ఉండబోతుందని చెప్పడం తప్పు కాదనుకొంటాము.

ఏది ఏమైనా క్రిష్ణాపట్నంలో విస్తృతస్థాయిలో తన వ్యాపార సామ్రాజ్యాన్ని నెలకొల్పబోతున్నారు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబీకులు. వారు ఎక్కడకు వెళ్తే, రాయలసీమ విషసంస్కృతులు కూడా అక్కడకు దిగుమతి కావడం గతంలో చాలా సందర్భాలలో ఈ రాష్ట్రప్రజలకు అనుభవమే. నెల్లూరు చాలా ప్రశాంతమైన జిల్లా. సామరస్య వాతావరణంలో, సుహృద్భావ వ్యవహారంతో జీవనం గడిపే ప్రజలున్నారిక్కడ. అటువంటిది, జిల్లా పారిశ్రామిక ప్రగతి మొత్తానికి లంకె ఉన్న క్రిష్ణాపట్నంలో వైఎస్ జగన్, ఆయన మిత్ర బృందం తిష్ట వేస్తే, పెత్తనం చేస్తే ఎటువంటి పరిస్థితులు రూపుదిద్దుకుంటాయో ఊహించుకోవడానికి భయం కల్గుతున్నది. క్రిష్ణపట్నం పరిసర గ్రామాల ప్రజలు, రైతులు ఇకముందు మాత్రం ఇప్పటి వలే స్వేచ్ఛాయుత శాంతి జీవితం గడపలేరన్నది వాస్తవం.

వ్యాపారాలు పెట్టుకొనే స్వేచ్ఛ ఎవరికైనా ఉంటుంది. ముఖ్యమంత్రి పదవిలో ఉన్నంత మాత్రాన, ఆయన కుటుంబీకులు వ్యాపారాలు చేసుకోకూడదని ఎవరూ చెప్పరు. కానీ వ్యాపారం కోసం ముఖ్యమంత్రి పదవిని అడ్డదుడ్డంగా దుర్వినియోగం చేయడం, దౌర్జన్యకర పద్ధతులలో ఇతరుల వ్యాపారాలలో వాటాలు గుంజుకోవడం మాత్రం సహించలేని విషయం. క్రిష్ణపట్నంలో ఓడరేవు నిర్మాణం దాదాపు పదేళ్ల క్రితం ప్రారంభమైంది. మొదట నాట్కో అనే కంపెనీ దీన్ని చేపట్టింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలా సంవత్సరాలపాటు వారు నిర్మాణంలో ప్రగతి సాధించలేక పోయారు. ఆ తర్వాత నవయుగ రంగ ప్రవేశం చేసింది. జలయజ్ఞం పుణ్యాన మూడేళ్లలో మూడింతల ఆర్థిక ప్రగతి చవిచూసిన కంపెనీ కాబట్టి, ఓడరేవు నిర్మాణాన్ని వేగిరపరచగలిగారు. నిజంగా ముఖ్యమంత్రి కుటుంబీకులకు దీనిపై శ్రద్ధ ఉంటే, నాట్కోకు ముందుకానీ, వారు వైఫల్యం చెందిన సమయంలో కానీ దీనిలో వాటా పొంది ఉండవచ్చు. అప్పుడంతా గమ్మునుండి, ఈ దశలో పెత్తనం తీసుకోవడం అంటే అధికార దుర్వినియోగం, దౌర్జన్య పూరితం అని కాక మరే పదాలతో వర్ణించాలి. ఏది ఏమైనా ముఖ్యమంత్రి చేస్తున్నది మంచిపని కాదు. ఎక్కడ లాభం ఉంటే, ఎక్కడ ప్రజల ఆస్తి కనపడితే అక్కడల్లా రాబందుల వలె, గద్దలవలె వాలిపోవడం ముఖ్యమంత్రిగా ఆయన చేయకూడని పని. దురాశ ఎప్పుడూ దుఃఖానికే దారి తీస్తుంది. తాను ఒక ప్రజా ప్రభుత్వాన్ని నడుపుతున్నానని కానీ, తాను ప్రజలకు జవాబుదారి అని కానీ ఆయనకు ఏ మాత్రం స్పృహ ఉన్నా ఇటువంటి దుర్మార్గపు ధోరణులు మానుకోవడం మంచిది. లేకుంటే ఆయనతోపాటు, ఆయన నేతృత్వం వహించే కాంగ్రెస్ పార్టీ కూడా ఈ జిల్లాలో మట్టి కొట్టుకపోతుంది.

ఆత్మకూరులో మద్యం

7వ పేజీ కొరవ

స్టేషన్‌కు కూతవేటు దూరంలో వున్న వీడియో షాపుల యజమానులు పైరసీ, నీలి చిత్రాల సిడిలను అమ్ముతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదంటే ఏమేరకు వారికి లంచాలు అందుతున్నాయో అర్థం చేసుకోవచ్చు.

పోస్టాఫీసులు

7వ పేజీ కొరవ

పంటను ముంచి వేసింది. గోవింద పల్లిలో సుమారు 50ఎకరాలు మునిగిపోయాయి. రైతులు నెత్తినోరు బాదుకుంటూ నీటి మడుగులో పాచిపోయిన వేరుశనగను పెరికి ఆరబెట్టుకొంటున్నారు. వందలాది ఎకరాల్లోని వేరుశనగపంట రైతులకు కష్టాల్ని మిగిల్చింది.

లీవీ పెంచే వడ్డాణాలు

8వ పేజీ కొరవ

ఆదరాభిమానాలను చూరగొన్నారు. పది సవర్ల నుంచి యాభై సవర్లతో ఈ వడ్డాణాలను వారివారి అభిరుచులు, ఆర్థిక స్థితిగతులకు అనుగుణంగా తయారు చేయించుకోవచ్చు. కెంపులు, పచ్చలు, ముత్యాలను పొదిగిన వడ్డాణాలు, గజలక్ష్మి బొమ్మను చెక్కిన వడ్డాణాలు జైన్ సిల్వర్ ప్యాలెస్‌లో కొలువు తీరి వున్నాయి. అలాగే వంకీలు కూడా కొత్త మోడల్స్ వచ్చివున్నాయి. వడ్డాణాలు, వంకీలు కావాలనుకొనే మహిళలు జైన్ సిల్వర్ ప్యాలెస్‌కు వెళ్లి తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేసుకోవచ్చు.

ప్రార్థనల్లో రాజకీయం

9వ పేజీ కొరవ

సోదరులకు శుభాకాంక్షలు తెలిపేందుకు ఎవరైనా నమాజు పూర్తిగా ముగిసాకే రావాలి. కానీ అది ముగియక ముందే ఈద్గాలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి తనషో మొదలెట్టారు. మహిళ అయిన కేంద్ర మంత్రి పనబాక లక్ష్మిని నమాజు జరిగే చోటుకు తీసుకొని రావడం విమర్శకు దారి తీసింది. ఇస్లాం సాంప్రదాయం ప్రకారం మహిళలు నమాజు జరిగేచోటుకు రాకూడదు. వాళ్లకై ప్రత్యేకించిన మసీదుల్లోనే ప్రవేశముంటుంది. ముస్లిం జనానికి 'టోపీ' పెట్టడానికి నాయకులు టోపీ పెట్టుకొని రావడం మినహా ఈద్గాలో ప్రవేశానికి ముందు కాళ్లు, చేతులు, ముఖం శుభ్రం చేసుకొనే బాధ్యతమరిచారు. చెప్పుకుంటూ పోతే పలు తప్పిదాలు ఈసారి 'ఈద్గా'లో రంజాన్ సందర్భంగా సాక్షాత్కరించాయి. మతపరమైన కార్యక్రమాల్లో రాజకీయాన్ని దూరంగా వుంచితే అందరికీ మంచిది.

వైద్య ఆరోగ్యశాఖ

9వ పేజీ కొరవ

అవినీతి ఆరోపణలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలున్నాయి. కుటుంబ నియంత్రణకు సంబంధించిన నిధులు కోట్లాది రూపాయలు ఈ కార్యాలయంలోనే దుర్వినియోగమయ్యాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి పనబాక లక్ష్మి తన పర్యటనలకు ఖర్చు భరిస్తున్నారని ఇక్కడ ఏమి జరిగినా చూస్తూ ఊరుకోకుండా ఈ శాఖ ప్రక్షాళనకు ప్రయత్నిస్తే బాగుంటుంది.

వేటు

9వ పేజీ కొరవ

కెక్కారు. బదలీపై వెళ్లే ముందు ఈ సంఘంలోని కార్యవర్గ సభ్యులైన వారి సర్వీసు రికార్డులను తెప్పించి ప్రవర్తన సరిలేదని లక్ష్మీరెడ్డి వ్రాసారట. దీంతో వారంతా లోలోన ఈ విషయమై మదవపడి పోతున్నారు. కొత్త ఎస్పీ మల్లా రెడ్డి ఈ వ్యవహారంలో ఎలా స్పందిస్తారన్నది వేచి చూడాలి.

ఇంటి స్థలాలు

11వ పేజీ కొరవ

మరెన్ని అక్రమాలు జరుగుతాయో? ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇందిరమ్మ ఇళ్ల స్థలాల లబ్దిదారుల జాబితాను రీ సర్వే జరిపి అనర్హులను తొలగించాల్సిన అవసరం వుంది.

సినిమా సమీక్ష


11వ పేజీ కొరవ

ఆ చిన్నారి తన గ్యాంగ్‌తో సహా అతని ప్లాట్‌ను ధ్వంసం చేయడం, తల్లిని తండ్రి విషయమై పుడింగిలా ప్రశ్నించడం కాస్త అతిగా తోస్తుంది. వెంకటేష్, తులసి తరహా పాత్రలు ఎన్నో చిత్రాల్లో పోషించాడు కాబట్టి ప్రత్యేకంగా చెప్పుకోబన్లేదు. నయనతార అందాల ప్రదర్శనతో, కొన్ని సన్నివేశాల్లో చక్కని నటనను ప్రదర్శించింది. హైదరాబాద్‌లోని రియల్ ఎస్టేట్ బూమ్‌పై సృష్టించిన కోకాపేట అంటీ పాత్రలో టివి యాంకర్ ఝాన్సీ అదరగొట్టింది. పెద్ద విలన్లు జయప్రకాష్‌రెడ్డి, అశిష్‌విద్యార్థి, రాహుల్‌దేవ్‌లకు పోషించను పాత్రలు లేవు. ఆలీ కామెడీ పరవాలేదు. పెద్దగా సరకు లేకపోయినా టైమ్‌పాస్ కాని వాళ్లు మాత్రం 'తులసి'కి వెళ్లే సాహసం చేయవచ్చు.

శరన్నవరాత్రులు

13వ పేజీ కొరవ

క్షేత్రమైన శ్రీభువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి ఆలయంలోనూ దసరా ఉత్సవాలు అతి వైభవంగా జరుగుతున్నాయి. భువనేశ్వరిదేవి, త్రిపురసుందరి, రాజరాజేశ్వరి, అన్నపూర్ణ, చండీ అలంకారాల్లో భువనేశ్వరీ మాత అలరారుతుంది. మొత్తంమీద నెల్లూరు నగరంలోని చిన్నాపెద్దా దేవాలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలతో ఎక్కడ చూసినా పండుగశోభ కొట్టొచ్చినట్లు కనపడుతుంది.



జమీన్‌రైతు
పాగతోట, నెల్లూరు - 524 001
సంవత్సర చందా
స్వదేశంలో రూ.200లు

క్రిష్ణాపట్నం పోర్టు వైఎస్ జగన్ స్వాధీనం

మొదటగా నాట్కో ఆ తర్వాత నవయుగ కంపెనీల చేతులు మారిన పోర్టు నిర్మాణం ఇపుడు ఏకంగా జగన్ చేతులలోకి పోవడం వల్ల కలిగే పరిణామాలు ఏట్లా వుంటాయో వూహకు అందడం లేదు. ఇందులో ముఖ్యమంత్రి కుటుంబ ప్రమేయం వుందని తెలియగానే అధికారులకు ముచ్చెమటలు పడుతున్నాయి. ఆయన్ను సంతోష పెట్టడం కోసం తమ పరిధులు దాటుతున్నారు. కంపెనీ పరంగా చెల్లించవల్సిన కోట్లాది రూపాయల నిర్వాసితుల పరిహారాన్ని కూడా ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే దోపిడీకి పర్యాయపదమని జగానికంతా తెల్సిన నిజం. నగర సరిహద్దులు, జిల్లా ఎల్లలు, అన్ని రకాల పరిధులు దాటి నెల్లూరు వరకు విస్తరించిన జగన్ వ్యాపార సామ్రాజ్య విస్తరణపై సవివర కథనం చదవండి.



వై.ఎస్.జగన్

నెల్లూరు జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి, భవిష్యత్తుకు మూలాధారమనదగిన క్రిష్ణాపట్నం ఓడరేవు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబం చేతులలోకి వెళ్లిపోయింది. పోర్టు నిర్మాణంలో, నిర్వహణలో కీలక భాగాన్ని ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్వంతం చేసుకున్నారు. నిర్ధారణగా, సందేహాతీతంగా, ఖచ్చితంగా తెలుస్తున్న నిజమిది. ఇనుప ఖనిజపు గనుల ఘనాపాటి గాలి జనార్దన్ రెడ్డి సలహా, సంప్రదింపులతోపాటు సహ భాగస్వామ్యంతో ఈ వ్యాపార విస్తరణ జరుగుతున్నది.

గాలి జనార్దన్‌రెడ్డికి, వైఎస్ జగన్‌కు మధ్య ఎటువంటి సంబంధాలున్నది అందరికీ తెలుసు. జగన్ స్నేహ హస్తం వల్లనే అనంతపురం జిల్లాలోని వేలాది కోట్ల రూపాయల ఖనిజపు గనులను కొల్ల గొట్టగలుగుతున్నాడు జనార్దన్‌రెడ్డి. వందలేళ్లనాటి గ్రామదేవత గుడిని కూడా బాంబులు పెట్టి ధ్వంసంగా పగలగొట్టించగలిగాడు. జగన్ కాలు పెట్టినచోట సామాజిక పరిస్థితులు ఎట్లా మారిపోతాయో, వీలు పెట్టిన వ్యాపారాల తీరు ఎట్లా ఉంటుందో అర్థం చేసుకోవడానికి ఈ నుంకులమ్మ గుడి విధ్వంసం ఒక్కటి చాలు. ఇపుడా జంట కన్ను క్రిష్ణాపట్నం మీద పడింది. ఈ ఓడరేవు ద్వారా దిగుమతి అయ్యే బొగ్గు, ఎగుమతి అయ్యే ఇనుప ఖనిజం లావాదేవీలపై పెత్తనం కోసం ఓడరేవు నిర్మాణం తమ పరం చేసుకొంటున్నారు. క్రిష్ణాపట్నంలో ఎపి జెన్‌కో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మించబోతున్నది. కేంద్ర ప్రభుత్వం 4వేల మెగావాట్ల అల్ట్రా మెగా థర్మల్ స్టేషన్ నిర్మాణానికి టెండర్లు పిలిచింది. 500 మెగావాట్ల స్థాయిలో మరొక మూడు, నాలుగు విద్యుత్ కేంద్రాలు రాబోతున్నాయి. వీటన్నిటికీ కోట్లాది టన్నుల బొగ్గు దిగుమతి చేసుకోవాలి. మరొక ప్రక్క బళ్లారి, అనంతపురం ప్రాంతాల నుంచి ఎగుమతి అయ్యే ఇనుప ఖనిజం మొత్తాన్ని క్రిష్ణాపట్నం ద్వారానే ఓడలకెక్కించాలి. ఈ దిగుమతి, ఎగుమతుల విలువ కూడా కోట్ల రూపాయలలో ఉండబోతుంది. అంత సొమ్ము చూస్తూ చూస్తూ వదలుకోవడం ఇష్టం లేక, ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని ఉపయోగించి, క్రిష్ణాపట్నం పోర్టు నిర్మాణం చేపట్టిన నవయుగ కంపెని నిర్వాహకుల మెడ మీద కత్తిపెట్టి, ఓడరేవు యాజమాన్యంలో ముఖ్యమైన భాగాన్ని తన కుమారుడికి కానుకగా అప్పగించాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. నవయుగ కంపెనీకి రాష్ట్రంలోని జలయజ్ఞంలో భారీస్థాయిలో కాంట్రాక్టు పనులున్నాయి. ఈనాడు పత్రిక వుణ్యాన అవకతవకలు వెలుగులోకి వచ్చిన ఎల్లంపల్లి పైప్‌లైన్ పని కూడా అందులో ఒకటి. ఈనాడు బయటపెట్టిన అక్రమాల మీద చర్య తీసుకుంటే ఆయన చాలా పెద్ద మొత్తంలో నష్టపోతాడు. కంపెనీ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూరుక పోతుంది. ఎల్లంపల్లి అవకతవకల పట్ల ప్రభుత్వం కళ్లు మూసుకునే షరతు మీద, క్రిష్ణాపట్నం ఓడరేవు యాజమాన్యంలో వాటా తీసుకున్నట్లున్నాడు ముఖ్య మంత్రి. వైఎస్‌కు కానీ, ఆయన కుటుంబానికి కానీ ఎదురు చెప్పి ఈ రాష్ట్రంలో వ్యాపారాలు చేయడం అసాధ్యమని తెలుసు కాబట్టి, సివిరావు కుక్కిన పేను వలె ముఖ్యమంత్రి కుమారుడడిగిన బెర్తులను వారికే వదలిపెట్టి, తాను ప్రక్కకు తప్పుకొన్నాడని పించింది. ఎల్లంపల్లి పైప్‌లైన్ గోల్మాల్‌కు ఎంత విలువ తీకుంటే, నవయుగ కంపెని ఇంత ఉదారంగా, ఉచితంగా ఓడరేవు వదలుకుంటుందో ఊహించండి. దొంగలు, దొంగలు ఊళ్ళు పంచుకోవడం అంటే ఇంతే కదా? ఎల్లంపల్లి పైప్‌లైన్ పగిలిపోతే కష్టాలపాలయ్యేది తెలంగాణా ప్రజలు; దానికి పెట్టిన సొమ్మంతా వృధా అయితే నష్టపోయేది కూడా రాష్ట్ర ప్రజానీకమే. కానీ దానివల్ల ముఖ్యమంత్రికి ఏకంగా ఒక ఓడరేవు యాజమాన్యం లాభం, నవయుగ కంపెనీకి అక్రమాల పాపం నుంచి విముక్తి ప్రయోజనం. ఓ దేముడా.... ఈ రాష్ట్రాన్ని, ఈ ప్రజలను రక్షించే సామర్థ్యం నువ్వు పూర్తిగా కోల్పోయావా స్వామీ...?

నిజంగా సీఎం కుటుంబీకులకు క్రిష్ణాపట్నం పోర్టుపై శ్రద్ధ వుంటే, వాటాకు ముందు కానీ, వారు వైఫల్యం చెందిన సమయంలో కానీ వీరిలో వాటా పొంది వుండవచ్చు. అప్పుడంతా గమ్ముమండి, ఈ దశలో పెత్తనం తీసుకోవడం అంటే అధికార దుర్వినియోగం అని కాక మరే పదాలతో వర్ణించాలి.

క్రిష్ణాపట్నంలో ముఖ్యమంత్రి కుటుంబ ప్రమేయం ఉందని తెలియగానే అన్నిస్థాయిల అధికారులకు ముచ్చెమటలు పడుతున్నాయి. ఎక్కడ ఏ చిన్న పని ఆలస్యమైనా జగన్ కన్నెరకు గురికావలసి వస్తుందనే భయంతో హడలిపోతున్నారు. రాజావారి మెప్పు పొందడం కోసం ఏ తప్పుడు పని చేయడానికైనా సిద్ధపడుతున్నారు. వాటిలో ప్రధానమైనది నిర్వాసితుల పరిహారం. ఓడరేవు నిర్మాణం కోసం సేకరించిన భూములలో ఇళ్ళు వాకిళ్ళు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించడం రేపు నిర్మించే కంపెనీ బాధ్యత. నీటి పారుదల ప్రాజెక్టుల వంటి ప్రజోపయోగ పథకాల విషయంలో ప్రభుత్వం ఈ బాధ్యతను నిర్వర్తిస్తున్నది. ఇది పూర్తిగా ప్రైవేట్ వ్యవహారం కాబట్టి, వారే చూసుకోవాలి. కానీ



గాలి జనార్దన్‌రెడ్డి

అధికారులు తెలివిగా ఈ భూములన్నింటిని ప్రజోపయోగం కోసం సేకరించినవిగా చూపించి, కోట్ల రూపాయల విలువ చేసే పునరావాస ప్యాకేజిని ప్రభుత్వ నిధులతో అమలు చేయచూస్తున్నట్లు వదంతిగా ఉంది. ముఖ్యమంత్రి మహిమా, మజాకానా?

మరొకప్రక్క పోర్టువరకు నిర్మితమౌతున్న రైల్వే లైన్‌లోనూ జగన్, జనార్

తరువ 14వ పేజీలో

Insurance Finance MGA
MARUTI SUZUKI Count on us
మారుతి వారి విజయదశమి సంబరాలు

Free
100% MINS + RS.4,500 Worth MP3 PLAYER
EXCHANGE BONUS: Rs.15,000/-
Free
100% MINS + RS.4,500 Worth MP3 PLAYER
EXCHANGE BONUS: Rs.15,000/-
SPECIAL OFFERS for CORPORATE EMPLOYEES & GRAMA PANCHAYATH MEMBERS
MODEL | Offer Upto 21st OCT | EXCHANGE BONUS
Alto | 100% Minsurance +Remote Locking | 10,000/-
M800 | 100% Minsurance + MP3 Player + Front Speakers | 5,000/-
Omni(5's/LPG) All Variants | 100% Minsurance + Seat Covers | 5,000/-
WagonRDuo | Remote Locking + Mat Sets | 15,000/-
ATTRACTIVE OFFERS for TRACTOR OWNERS, Rural Govt. TEACHERS & DOCTORS
BHARGAVI AUTOMOBILES PVT. LTD.,
Authorised MARUTI Dealer for Sales, Service & Spares
A.K.Nagar, Nellore. Ph: 2333335, 8. Cell: 98480 74447
AUTO LOAN HDFC BANK We understand Your world
Contact : 98664 44198
* Conditions Apply. All Offers from the Dealer. Offer valid on the stocks available with us Credit at sole discrition of Financier

మిత్రులకు, శ్రేయోభిలాషులకు విజయదశమి శుభాకాంక్షలు
S.V.G. టూర్స్ & ట్రావెల్స్
24-2-382, నెం.10, చంద్రబాగ్, కస్తూరిదేవి బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా
జి.యన్.టి.రోడ్, నెల్లూరు -3. ఫోన్: 6455448, సెల్: 94401 05127
మా S.V.G. టూర్స్ & ట్రావెల్స్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ
మా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.
యాజమాన్యం
S.V.G. టూర్స్ & ట్రావెల్స్



పాత ఎస్పీ లక్ష్మీరెడ్డి వీడ్కోలు సభలో మాట్లాడుతున్న ఎస్పీ మల్లారెడ్డి. వేదికపై కలెక్టర్ రవిచంద్ర, లక్ష్మీరెడ్డి వారి సతీమణులున్నారు.



కీ॥శే॥ దందోలు జయరామిరెడ్డి
మార్కెటింగ్ కమిటీ సూపర్‌వైజర్
జననం: 01.7.1952 మరణం:20.10.2005

అమృతమూర్తికి ద్వితీయ వర్ధంతి

ఆదరణ, అనురాగాలతో అందరినీ అలరించిన
మమతానురాగాల అమృతమూర్తి, మా ఉన్నతికి అనునిత్యం
శ్రమించిన మా ఇంటి దైవం

శ్రీ దందోలు జయరామిరెడ్డి గారు

మమ్ములను వీడి దైవ సాన్నిధ్యం చేరి నేటికి రెండేళ్లు గడిచినా
మా హృదయాలలో చిరంజీవులే.
మీ దివ్య ఆశీస్సులతో జీవనం సాగిస్తున్నాము.
ద్వితీయ వర్ధంతి సందర్భంగా మీ ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: దందోలు రమి
కుమారుడు - కోడలు
దందోలు రాజశేఖరరెడ్డి - P.రామ్య (USA)
మనుమడు: దందోలు నవనీతకుమారరెడ్డి



హోటల్

మమ్మల్ని ఆదరిస్తున్న మిత్రులకు, శ్రేయోభిలాషులకు కష్టమర్లకు విజయదశమి శుభాకాంక్షలు

శ్రీ లక్ష్మీ శ్రీనివాస భవన్

ఆర్టీసి బస్టాండ్ ప్రక్కన, నెల్లూరు. ఫోన్: 0861 - 6519402

త్వరలో ఐస్‌క్రీమ్స్




శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు
ఎం.ఎల్.ఏ., నెల్లూరు.

నెల్లూరు నగరానికే తలమానికంగా.... శుచి, రుచికరంగా
టీ, కాఫీ, టిఫిన్, బ్రాహ్మణ భోజనం లభ్యం.
నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభమైన
మా హోటల్ జనాభిమానం పొంది దిగ్విజయంగా నడుస్తున్న వేళ
ఎమ్మెల్యే గారికి విజయదశమి శుభాకాంక్షలు.



మీ
పి.వి.కామేశ్వరరావు
పి.ఎస్.కృష్ణమోహన్

జన్మదిన శుభాకాంక్షలు



ప్రజాభ్యుదయ పథంలో అలుపెరుగని బాటసారి
రాజకీయ సమరాంగణాన అపజయమెరుగని అజేయుడు
ప్రజాసమస్యా పరిష్కారంలో విశ్రాంతి కోరని కృషీవలుడు
ప్రజల మనిషి, మా మిత్రులు, సర్వేపల్లి శాసనసభ్యులు

శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి గారికి

హృదయ పూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.

పూండ్ల వెంకురెడ్డి
కాంట్రాక్టర్, నెల్లూరు

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.